**WANTED**

గత 15 సంవత్సరాలుగా ప్రజల సమస్యలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు వర్తమాన వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989894528

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

## వరంగల్

మంగళవారం 03 సెప్టెంబర్ 2024

పేజీలు :8

హన్మకొండ - భూపాలపల్లి - ములుగు - మహబూబాబాద్ - జనగాం

## కేసముద్రంలో మంత్రి సీతక్కకు చేదు అనుభవం..

### - కాన్వాయ్ ని అడ్డుకున్న మహిళలు...

**కేసముద్రం, సెప్టెంబర్ 02(ప్రజాజ్యోతి):**
రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకురాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ మంచి నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సోమవారం నాడు స్థానిక ఎంపి బలరాం నాయక్,ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ మరియు అధికారులతో కలిసి కేసముద్రం మండల కేంద్రంలో సుడిగాలి పర్యటన చేపట్టారు.ఈ నేపథ్యంలో వర్షాలకు నష్టపోయిన బాధిత కుటుంబాలను పరామర్శించిన మంత్రి సీతక్క కట్టు కాలువలోని బాధిత కుటుంబాలను పరామర్శించలేదని అదే కాలనీకి చెందిన కొంతమంది మహిళలు ఆవేదనతో మంత్రి సీతక్క కాన్వాయ్ ను అడ్డుకున్నారు. అప్రమత్తమైన పోలీసులు మహిళలను కాన్వాయ్ నుంచి అడ్డుతొలగించి సీతక్క కాన్వాయ్ ను ముందుకు పంపారు.కాన్వాయ్ ను అడ్డుకున్న మహిళలు భూక్యఅమ్మి,నీలిమ,ధరావత్ తారా,ఆంగోత్ ప్రసన్న నాయక్,శోభ తదితరులు ఉన్నారు.



# కేసముద్రంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో

# మంత్రి సీతక్క విస్తృత పర్యటన









**పరిస్థితులను పరిశీలించిన సీతక్క..**

**తక్షణ చర్యలు తీసుకోవాలని రెవిన్యూ అధికారులకు ఆదేశాలు..**

**గ్రామాల వారిగా రిపోర్ట్ సేకరించి ప్రభుత్వానికి అందించాలి..**

**కేసముద్రం, సెప్టెంబర్ 02 (ప్రజాజ్యోతి):** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఆయా గ్రామాలలోని చెరువులు నిండుకుండల తలపిస్తున్నాయి.మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్లో ఒక మీటరు లోతుతో వర్షపు నీరు ప్రవహించింది. ఈ మేరకు పలు షాపులలోకి, ఇండ్లలోకి భారీగా వరద నీరు చేరడంతో ఇండ్లలోని నిత్యవసర వస్తువులు షాపులలో సామాగ్రి నీటి పాలు అయ్యాయి, భారీగా నష్టం వాటిల్లింది విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క సోమవారం ఎన్టీఆర్ నగర్, సంతోష్ నగర్ కాలనీ, స్థానిక అంబేద్కర్ సెంటర్ లోని వెంకటేశ్వర ఫర్టిలైజర్ షాపు, వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి, స్వయంగా పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వరద ప్రభావిత ప్రాంతాల్లో తక్షణ చర్యలు తీసుకోవాలని రెవిన్యూ అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా గ్రామాల వారిగా రిపోర్ట్ సేకరించి ప్రభుత్వానికి అందించాలని, నాళలపై అక్రమ కట్టడాలను గుర్తించి తక్షణమే తొలగించాలని రెవిన్యూఅధికారులకు, పంచాయిత్ రాజ్ శాఖ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో యంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, అదనపు కలెక్టర్ (రెవిన్యూ) డేవిడ్, ఆర్డీఓఅలివేలు,తహసిల్దార్ తాల్లూరి దామోదర్, డీఎస్పీ తిరుపతిరావు, సీఐ సర్వయ్య ,ఎస్సై మురలీధర్ రాజ్, మండల వ్యవసాయ అధికారి బానోత్ వెంకన్న, రెవిన్యూ, పంచాయతీరాజ్, ఆయా శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్ రావు, కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్ బట్టు శ్రీను, మాజీ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారు వెంకన్న, చిలువేరు సమ్మయ్య గౌడ్, రావుల మురళి , చిదురాల వసంతరావు,తరాల వీరేష్, ఆయుబ్ ఖాన్, బాలు నాయక్, గుగులోత్ చిన్న వెంకన్న, అల్లం గణేష్, దయాకర్, పోలేపెల్లి వెంకట్ రెడ్డి, గండి శ్రీను ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు , పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి






ధ్వంసం అయిన రోడ్ల మరమ్మతులు చేపట్టాలి

కేసముద్రం, సెప్టెంబర్ 02(ప్రజాజ్యోతి): కేసముద్రం మండల కేంద్రంలో మొన్న, నిన్న ఎడతెరపి లేకుండా కురిసిన భారీ వర్షానికి నష్టపోయిన కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో చిరు వ్యాపారుల షాపులను సందర్శించి, వారికి జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా చొప్పరి శేఖర్ ,మంద భాస్కర్ మాట్లాడుతూ మండల కేంద్రంలో తమ కుటుంబాల పోషణ నిమిత్తం వివిధ రకాల షాపులను నడుపుకుంటూ చిరు వ్యాపారులు జీవనాన్ని కొనసాగిస్తున్నారన్నారు. ప్రకృతి కన్నెర్ర జేసి బీభత్సమైన వర్షం కురవడం వలన షాపులలోకి ,ఇండ్లలోకి వరద నీరు చేరడంతో షాపులలోని సామాగ్రి తో పాటు ఇండ్లలోని నిత్యవసర వస్తువులు నీటపాలు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో లక్షలాది రూపాయల నష్టం జరిగి నడి రోడ్డున పడ్డారని అన్నారు. రాత్రంతా కురిసిన వర్షానికి కంటిమీద కునుకు లేకుండా బిక్కు బిక్కు మంటూ భయాందోళనకు గురవుతూ తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని అన్నారు. వర్ష బీభత్సంతో రోడ్లన్నీ ధ్వంసం అయ్యాయని ప్రయాణికుల అవసర నిమిత్తం ప్రభుత్వం తక్షణమే మరమ్మత్తులు చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. భారీ వర్షానికి నష్టపోయిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకొని వారి జీవనాభివృద్ధికి చేయూతనివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కాసు సాయిచరణ్, సామ సారయ్య ,పిన్నోజు బాలా చారి , ప్రేమ్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ సీ.ఎం వైయస్సార్ వర్ధంతి వేడుకలు.



రాయపర్తి మండలం సెప్టెంబర్ 2 ప్రజా జ్యోతి. స్థానిక ఎమ్మెల్యే హనుమండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారంరాయపర్తి మండల పార్టీ కేంద్ర,కార్యాలయంలోఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా, సంక్షేమ పథకాలతో, పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన, దివంగత మహానేత డాక్టర్ వైయ.స్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, వర్ధంతి వేడుకలు నిర్వహించిన కార్యక్రమం, రాయపర్తి మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం జరిగింది.అనంతరం నిర్వహించిన వై.య.స్సార్ సంస్మరణ సభలో రవీందర్ రెడ్డి మాట్లాడుతూప్రజల గుండెల్లో వైయస్సార్ ది మర్చిపోలేని స్థానం అని , సరస్వతి పుత్రులకు ఫీజు రీయింబర్స్మెంట్ అందించిన ఘనత వై.స్సా.ర్ ధి , పాలనలో ప్రజా సంక్షేమం, నిరుపేద ముస్లిం యువతకు విద్య ఉద్యోగ అవకాశాలలో ప్రత్యేక రిజర్వేషన్ అనే విప్లవాత్మక నిర్ణయం తీసుకున్న ఘనత డాక్టర్ వైయస్సార్ ధి, వైయస్సార్ ఆశయాలను కొనసాగిస్తాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలోబ్లాక్ అధ్యక్షులు హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు మచ్చ రమేష్,మరియు , మచ్చ నిలయ మాచర్ల ప్రభాకర్ తదితరులు మండల ముఖ్య నాయకులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలాయ పెల్లిలో వైద్య శిబిరం.




రాయపర్తి మండలం సెప్టెంబర్ 2 ప్రజా జ్యోతి.:బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో తిరుమలయపల్లి గ్రామంలో లక్ష్మీ నరసింహా హాస్పిటల్ వారి సహకారంతో సోమవారం మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇల్లంద మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ముద్రబోయిన వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ బాలవికాస సంస్థ సేవలు గ్రామ అభివృద్ధి మరియు అనేకమైన సేవా కార్యక్రమాలు చేస్తూ ఇప్పుడున్న పరిస్థితులలో విష జ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఈ యొక్క హెల్త్ క్యాంపు ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రెటరీ సంతోష్, గ్రామ అధ్యక్షులు పాశం నారోత్తంరెడ్డి, మాజీ సర్పంచ్ గజ్జెల్లి అనంత ప్రసాద్, వర్షపాక ఎల్లయ్య, కుమార్, రామచంద్ర రెడ్డి హాస్పిటల్ వైద్యుల బృందం మరియు ఏ.ఎన్.ఎం. రజియా, ఆశా కార్యకర్తలు వశపాక రాధా, మంజుల, బాలవికాస సంస్థ ప్రతినిధులు పిట్టల రాణి, అనురాధ, స్వాతి మరియు ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది,

## లయన్స్ క్లబ్ ఆఫ్ వారియర్స్ ఆధ్వర్యంలో రెయిన్స్ కోట్స్ పంపిణీ




వరంగల్ సిటీ, సెప్టెంబర్ 02 (ప్రజాజ్యోతి) :వరంగల్ నగరంలోని శంభునిపేట జంక్షన్ లో సోమవారం లయన్స్ క్లబ్ వారియర్స్ అధ్యక్షుడు శేర్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో 20మంది పేపర్ బాయ్స్ కి ఉచితంగా రెయిన్ కోట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు శేర్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రతిరోజు తెల్లవారు జామున 3గంటలకే నిద్ర లేచి ఇంటింటికి వార్తాపత్రికలను చేరవేసే పేపర్ బాయ్స్ చాలా ఇబ్బందులు పడుతుంటారు. భారీ వర్షం, చలి తీవ్రత లోను వారు పేపర్ వేయడం మానరు. పేపర్ బాయ్స్ గా పని చేస్తున్నవారు దాదాపుగా చదువుకునే విద్యార్థులై ఉంటారు. వారి కుటుంబ పోషణ భారమైనప్పుడు ఇంట్లో తల్లిదండ్రులకు చేదోడు వాదోడుగా ఉండడానికి పార్ట్ టైం పేపర్ బాయ్స్ గా పని చేస్తుంటారు. వారు పడే ఇబ్బందులను గుర్తించి వర్షం, చలి నుంచి రక్షించే రెయిన్ కోట్స్ ని పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. లయన్స్ క్లబ్ వారియర్స్ సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడంలో ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ వారియర్స్ సెక్రటరీ లయన్ కందికొండ కుమారస్వామి, లయన్ నాగపురి కిరణ్ ,లయన్ డా. ఆకారపు రాజగోపాల్ మరియు వివిధ పత్రికల ఏజెంట్లు, పేపర్ బాయ్స్ తదితరులు పాల్గొన్నారు.

## కాట్రపెల్లి లో నిర్వాసిత కుటుంబాలకు 50 కేజీల బియ్యం అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.



రాయపర్తి మండలం సెప్టెంబర్ 2 ప్రజా జాతి.:స్థానిక ఎమ్మెల్యే హనుమండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన గుర్ర పు సమ్మయ్య, ముప్పిడి ఎల్లయ్య నివాసాల్లోకి నిన్న కురిసిన అతి భారీ వర్షానికి, వరద నీరు రావడంతో ఇండ్లు కూలిపోవడం జరిగింది, నిర్వాసితులైన వారి కుటుంభాలను సోమవారం సందర్శించి, ఇరువురికీ 50 కేజీల బియ్యం అంధిచి,ఈ విషయాన్ని, స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి దృష్టికీ తీసుకుకెళ్లి, పరిష్కారిస్తాం, అని తెలిపినరాయపర్తి మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మండల నాయకులు ఉళ్లెం గుల నర్సయ్య, జైపాల్ రెడ్డి, బిక్షపతి, కర్నే యాకయ్య, చిట్యాల వెంకన్న, నాగభూషణం మరియు తదితరులు పాల్గొన్నారు.

## లోలేవల్ కాజ్ వేను పరిశీలించిన అధికారులు



మహాముత్తారం,సెప్టెంబర్ 2. ప్రజా జ్యోతి :కేశవపూర్ పెగడపల్లి మధ్య గల లోలేవల్ కాజ్ వేను సోమవారం మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు తహసీల్దార్ శ్రీనివాస్ తో కలిసి పరిశీలించారు.భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.వరద ప్రవాహం ఎక్కువగా ఉన్నప్పుడు ఎవరు కూడా వాగులు లోలేవల్ కాజ్ వేలను దాటడానికి ప్రయత్నం చేయకూడదని సూచించారు.

# ముంపు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయండి



### అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు

కాళేశ్వరం సెప్టెంబర్02( ప్రజా జ్యోతి) : గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తుందని వెంటనే ముంపు గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాలు జారీ చేశారు. సోమవారం మండలంలోని కాళేశ్వరం గోదావరి వద్ద నది ప్రవాహాన్ని పరిశీలించి ముంపు ప్రాంతమైన పూసుకుపల్లిలో ప్రజలకు జాగ్రత్తలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ శాఖ ఆదేశాల మేరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని గోదావరి నది ఎగువన కురిసే వర్షాలకు ఉప్పొంగి ప్రవహిస్తుంది అని నదిలో స్నానం ఆచరించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని నది వద్ద గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయాలని లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసి వెంట వెంటనే తనకు సమాచారం అందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ వీరభద్రం, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తహసిల్దార్ ప్రహ్లాద్ రాథోడ్, ఇరిగేషన్ డి ఈ సూర్యప్రకాష్, సిఐ రామచంద్ర రావు, కాళేశ్వరం ఎస్సై చక్రపాణి, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, సిడబ్ల్యూసి సైట్ ఇంజనీర్ శ్రీకాంత్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# వైయస్ రాజశేఖర్ రెడ్డి కి ఘన నివాళులు,



శాయంపేట సెప్టెంబర్ 2 ప్రజా జ్యోతి : మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా మండల ప్రధాన కార్యదర్శి చిందం రవి మాట్లాడుతూ మహానేత వైఎస్సార్ సీఎం గా ఉన్న సమయంలో ఉమ్మడి రాష్ట్రాలకు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకొచ్చి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడు అని అన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త వైఎస్సార్ ను స్ఫూర్తి గా తీసుకోని తన ఆశయాలను కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు చింతల రవిపాల్, మారపెల్లి కట్టయ్య, రాజేందర్ ,వరదరాజు, మార్కండేయ, ప్రపంచరెడ్డి, వీరన్న, భిక్షపతి, శంకర్, శ్రీను, కోల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకుల సమీక్షా సమావేశం

వరంగల్ సిటీ, సెప్టెంబర్ 02 (ప్రజాజ్యోతి) :వికసిత్ భారత్- 2047 లక్ష్యానికి అనుగుణంగా గల్లీ నుంచి ఢిల్లీ వరకు భారతీయ జనతా పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతీ కార్యకర్త కృషి చేయాలని జిల్లా ఉపాధ్యక్షుడు గడల కుమార్ కోరారు. సోమవారం 42వ డివిజన్ రంగశాయిపేటలో డివిజన్ అధ్యక్షుడు తాళ్లపల్లి అర్జున్ ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమ సన్నాహక సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గడల కుమార్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతీ బూత్ నుండి 200 మందిని చేర్పించే దిశగా కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయాలని సూచించారు. భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో బిజెపిదే అధికారమని, దానికోసం నాయకులు, కార్యకర్తలు విశేష కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకులు శ్రీరా



మోజు మోహనాచారి, బక్కి రంజిత్, ఆరె కార్తీక్, చాపల నాగరాజు, దూడే పరమేశ్, దారబోయిన అనిల్, క్యాతం రంజిత్, రఘు, దుబ్బాల అశోక్,బోయినిరాజు,మహిళానాయకురాలుకత్తి సోని తదితరులు పాల్గొన్నారు.

# పునరావాస కేంద్రాలలో ఆశ్రయం పొందండి





**- బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే**

**- క్షేత్రస్థాయిలో లోతట్టు ప్రాంతాల సందర్శన**

వరంగల్ సిటీ, సెప్టెంబర్ 02(ప్రజాజ్యోతి) :వరద ముంపు ప్రాంత బాధితులు పునరావాస కేంద్రాలలో ఆశ్రయం పొందాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే ప్రజలను కోరారు. భారీ వర్షాల నేపథ్యంలో నగరంలో ముంపునకు గురైన లోతట్టు ప్రాంతాలలో కమిషనర్ సోమవారం క్షేత్ర స్థాయిలో పర్యటించి సమర్థవంతంగా పని ఏర్పాటు చేయుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ వీ డి ఓస్ కాలనీ, బాపూజీ నగర్, ఇందిరమ్మ కాలనీ, ఎన్ ఎన్ నగర్, బిఎన్ నగర్, ఉర్సు ప్రభుత్వ పాఠశాల, డీకే నగర్, తెలంగాణ కాలనీ, మైసయ్య నగర్ తదితర ప్రాంతాలను సందర్శించారు. అనంతరం కమీషనర్ మాట్లాడుతూ మరో రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ అంచనాల నేపద్యంలో లోతట్టు ప్రాంత ప్రజలు బల్దియా ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందాలని అన్నారు. అధికారులు వారికి మంచి నీటి సౌకర్యం భోజనంతో పాటు బ్లాంకెట్ లు అందజేస్తారని హెల్త్ క్యాంప్ లు కూడా ఏర్పాటు చేస్తారని తెలిపారు. పరిస్థితులు చక్కబడే వరకు పునరావాస కేంద్రాలను బాదితులు వీడ కూడదని భరోసా కల్పించిన కమీషనర్ ఉర్సు ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించి బాధితులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ 40వ డివిజన్ మరుపల్ల రవి, ఇన్చార్జి ఎస్ ఈ రాజయ్య, సి ఎం హెచ్ ఓ డా. రాజేష్, డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఈ ఈ శ్రీనివాస్, డి ఈ లు సంతోష్ బాబు, సారంగం, రాజ్ కుమార్, ఏఈలు హరికుమార్, మేనకా, మోజామిల్ తదితరులు పాల్గొన్నారు.

# నాళాలు మూత పడేలా నిర్మాణాలు చేపట్టవద్దు...

**- రోడ్లపై నీళ్లు నిలవకుండా చర్యలు చేపట్టాలి**

**- ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా అధికారులకు పలు సూచనలు చేసిన నాయిని**

**- కూడా , అర్ అండ్ బి , ఎన్ హెచ్ అధికారులతో క్షేత్ర స్థాయి పరిశీలన...**

హన్మకొండ, సెప్టెంబర్02(ప్రజా జ్యోతి):తేలికపాటి వర్షాలకు సైతం ప్రధాన రహదారుల వెంట నీరు నిలువకూడదని,నాళాలు బహిరంగంగా ఉండేలా నిర్మాణాలు చేపట్టుకునేలా చూడాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీచేశారు. అన్నిరంగాల్లో అభివృద్ధి దిశగా పరుగులు పెడుతున్న వరంగల్ మహానగరంలో వర్షాల ప్రభావంతో చిన్నచూపు కావడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 9న ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో బాలసముద్రం ప్రధాన రోడ్డును కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు , ఎన్ హెచ్ డిఈఈ కిరణ్ కూడా ఈఈ భీమ్ రావు, పీసీసీ మెంబర్ బట్టి శ్రీనివాస్ రావు, అధికారులతో కలిసి పరిశీలించారు. నిర్మాణం చేపట్టే ప్రతి పనిలో శాశ్వత పరిష్కారం ఉండేలా పనులు జరగాలని తెలిపారు. ప్రధాన రోడ్ల పక్కన ఉన్న నాళాలు(సైడ్ డ్రైన్)లు బహిరంగంగా ఉండేలా



చూడాలని దుకాణ సముదాయాల యాజమాన్యానికి కచ్చితమైన ఆదేశాలు ఇవ్వాలని పేర్కొన్నారు.పోలీస్ హెడ్ క్వార్టర్ నుంచి యూనివర్సిటీ వరకు ప్రధాన రహదారికి ఇరువైపులా బీటీ రోడ్డు నిర్మాణం త్వరగతిని పూర్తి చేయలని, బ్రిడ్జి నిర్మాణం పూర్తి స్థాయికి చేరుకుందని అన్నారు. భారీ వర్షాలకు సైతం నాయిమ్ నగర్ మోరి ఆవరణలో నీరు సజావుగా సాగడం పట్ల ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం పట్ల నమ్మకం ఏర్పడిందని భవిష్యత్ లో ప్రధాన నాళాల్లో వర్షాలకు నీరు నిలువలు ఉండవని ఎమ్మెల్యే అన్నారు.బ్రిడ్జి నిర్మాణ ఆవరణలో సుందరికరణ పనులు, పాదచారులు మార్గం రెండు సమవుజ్జిగా కొనసాగించాలని సూచించారు.

# బచ్చన్నపేటలో ముగిసిన శ్రావణమాస పోచమ్మ బోనాలు

**భక్తి శ్రద్ధలతో బోనాలతో బయలుదేరిన మహిళలు**
**చివరిరోజు ఘనంగా అమ్మవార్లకు బోనాల సమర్పణ**
**శివసత్తుల విన్యాసాల మధ్య అంగరంగ వైభవంగా బోనాలు**

బచ్చన్నపేట, సెప్టెంబర్ 02 (ప్రజాజ్యోతి) : మండల కేంద్రంలో పవిత్ర శ్రావణమాస చివరి బోనాలను అమావాస్య రోజు సోమవారం మహిళలు భక్తి శ్రద్ధలతో గ్రామ దేవతలకు బోనాల మొక్కలు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా బచ్చన్నపేటలో నాయి బ్రాహ్మణ సంఘం మహిళలు ఇంటింటా భక్తి శ్రద్ధలతో డప్పు చప్పుల మధ్య ప్రధాన వీధుల గుండా శివసత్తుల విన్యాసాల మధ్య అంగరంగ వైభవంగా బోనాలు ఎత్తుకొని పోచమ్మ తల్లికి మహిళలంతా బోనాలు ఎత్తుకొని వరుస క్రమంలో గుడి చుట్టూ ప్రదర్శ చేసి గుడిముందు బోనాలు దింపి అమ్మవారి ఎదుట బోనాలు సమర్పించి తమ తమ మొక్కలను చెల్లించుకుని నైవేద్యం సమర్పించారు. భక్తి శ్రద్ధలతో నాయిబ్రాహ్మణ సంఘం నాయకులు, మహిళలు యువకులు బంధు మిత్రులు పిల్లా పాపలతో చేరుకున్నారు. ప్రజలం దరికీ అంతా శుభమే కలగాలని మనసారా అమ్మవార్లను ప్రార్థిస్తున్నా మన్నారు. గ్రామ దేవతల బోనాలు మన సంస్కృతిక సాంప్రదాయానికి నిదర్శనం అని, పాడి పంటలతో ఆరోగ్య సిరితో భోగ భాగ్యాలతో ఈ ప్రాంతం ప్రజలు, బోనాలతో బయలుదేరిన మహిళలను పోచమ్మ తల్లి మమ్మల్ని దీవించి చల్లంగా చూడాలని వేడుకుంన్నారు. ఈ కార్యక్రమంలో తేలుకంటి



సంధ్య శ్రీనివాస్,తేలుకంటి.సరిత వేణుగోపాల్,తేలుకంటి దేవిక గణేష్, తేలుకంటి రాధ అంజయ్య, తేలుకంటి, రాజేశ్వరి వెంకటేష్, తేలుకంటి సుమతి మురళి, పిల్లి శిరీష ఆంజనేయులు, తేలుకంటి రేణుక పద్మాకర్, తేలుకంటి కనుకవ్వ సత్యనారాయణ,తేలుకంటి. హారిక వెంకట్రాజు, అవధూత సరోజన రాజ మల్లయ్య, అవధూత మణెమ్మ లక్ష్మయ్య, అవధూత రాణి శ్రీనివాస్, అవధూత శాంతమ్మ స్వామి, తేలుకంటి కల్పన ప్రవీణ్, తేలుకంటి శైలజ కమలాకర్,తేలుకంటి. అరుణ,సాయి, భరత్. లోకేష్, వినయ్, అవధూత రాజు, పిల్లి.ఉదయ్ కుమార్, ఆడపడుచులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మరణంలేని మహనీయుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి

టేకుమట్లసెప్టెంబర్ 02 ప్రజాజ్యోతి న్యూస్: మండలకేంద్రంలో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి15వ వర్ధంతికార్యక్రమాన్ని మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుకోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయనచి త్రపటానికి పూలమాలవేసికాంగ్రెస్ నాయకులునివాళులు అర్పించారు.సతీష్ గౌడ్ మాట్లాడుతూ ఆ మహనీయుని సేవలు చిరస్మరనీయం.పేదల తల రాతలను మార్చిచరిత్రలోరామరాజ్యాన్ని కళ్లముందు చూపించినస్ఫూర్తి ప్రధాత ఏ నాయకుడుచేయలేని సంక్షేమపథకాలను పేదలకోసం ఆరోగ్యశ్రీ,108,104,పథకాలతో పేదల గుండెల్లోచిరస్థాయిగా నిలిచిపోయినబడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతిపేదల పెన్నిధిమ రణం లేని మహనీయుడు ప్రజాసేవలోనేతుదిశ్వాసవిడిచిన అమరవీరుడు ఆ మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ఆయనచేసినసేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండలప్రధాన కార్యదర్శిదాసారపు సదానందం, ఉపాధ్యక్షులుమోతె రాజమౌళి,మాధం కొంరయ్య,మండల కోశాధి



కారిశాస్త్రాల కిరణ్,వీవర్స్ జిల్లా అధ్యక్షుడుఆడెపు సంపత్,యూత్ జిల్లా అధ్యక్షుడుబండ శ్రీకాంత్,మండల నాయకులువంగ నరేష్,రఘోత్తం రెడ్డి, రాజేందర్,చిట్యాల మార్కెట్ డైరెక్టర్ విజేందర్,పైడిపల్లి సతీష్, రాజేందర్,సరోత్తం రెడ్డి,గోనె శ్రీనివాస్.మండలయూత్ అధ్యక్షుడు నూనెటి రమేష్ తదితరులు పాల్గొన్నారు

# మెడికల్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

## - 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి

వరంగల్ సిటీ, సెప్టెంబర్ 02 (ప్రజాజ్యోతి) : భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలలోని ఇండ్లలోకి వరద నీరు వచ్చి చేరుతున్నందున ప్రజలు అనారోగ్యాల బారిన పడే అవకాశం ఉందని, అందుకు మెడికల్ క్యాంపులు సద్వినియోగం చేసుకోవాలని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. సోమవారం కరీమాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం పునరావాస కేంద్రం ఏర్పాటు చేసినందున ఎస్ఆర్ఆర్ తోట ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్ అనిత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెడికల్ క్యాంపులో నిర్ధారించిన రోగులకు కార్పొరేటర్ మరుపల్ల రవి మందులను అందజేశారు. వర్షాల వల్ల అంటువ్యాధులు ప్రబలె అవకాశాలు ఎక్కువగా ఉన్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పునరావాస కేంద్రంలో 70 మందిని పరీక్షించి జ్వరము ఇతర సమస్యలతో బాధపడుతున్న వారికి మందులను పంపిణీ చేసినట్లు మెడికల్ ఆఫీసర్ డా. అనిత తెలిపారు. కార్యక్రమంలో



డాక్టర్ అనిత, సిబ్బంది డి మోహన్, ఎం మంజుల, మౌనిక, జి ప్రభాకర్, ఆశ వర్కర్లు పద్మ, వీణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఎయిడ్స్ పై అవగాహన,



శాయంపేట సెప్టెంబర్ 2 ప్రజా జ్యోతి : ఎన్ ఎ సి ఓ, టీజీ ఎస్ ఎసిఎస్ ఆదేశాల మేరకు సోమవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో హెచ్ఐవి ఎయిడ్స్ పై ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జోనల్ అధికారి రంజిత్ పాల్గొని మాట్లాడుతూ ఎయిడ్స్ అనే వ్యాధి సంభోగాల వల్ల ముఖ్యంగా ఒకరి కంటే ఎక్కువ మందితో సంభోగంలో పాలొనడం వల్ల, రక్త మార్పిడి వల్ల,తల్లి నుండి బిడ్డకు కలుషిత సిరంజీలా వల్ల ఎయిడ్స్ వ్యాధి సంక్రమిస్తుంది. తగు జాగ్రత్తలు పాటించకపోతే హెచ్ఐవి ఎవరికైనా సోకవచ్చు అని తెలియజేశారు. మండల కేంద్రంలో ఇంటింటికీ తిరిగి హెచ్ఐవి గురించి విస్తృత ప్రచారం చేశామన్నారు. ఎయిడ్స్ పై అవగాహన కోసం 1097 సంప్ర దిం చగలరని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్ పి ముస్తాక్ , క్లస్టర్ వర్కర్ స్వప్న ప్రజలు పాల్గొన్నారు.

# సెల్యూట్ పోలీస్



కొత్తగూడ సెప్టెంబర్ 2(ప్రజాజ్యోతి) : కొత్తగూడ మండలంలో కురిసిన భారీ వర్షాలకు వాగులు ప్రమాదకరమైన స్థితిలో ప్రవహిస్తున్నాయి ప్రజలు ప్రమాదాల బారిన పడ కుండా జిల్లా పోలీసు అధికారులసూచన మేరకు గూడూరు సిఐ బాబురావు నేతృత్వంలో కొత్తగూడ ఎస్ఐ కుశ కుమార్ ఎప్పటికీ అప్పుడు ప్రమాదకరమైన వాగుల వద్ద ఉండి ప్రజలను అటువైపు వెళ్లకుండా నిలువరిస్తూ విధి నిర్వహణలో భాగంగా భోజనం సైతం వాగు వద్ద మోరిపోయిన కూర్చొని భోజనం చేసి అక్కడే ఉన్నారు వీరి యొక్క పట్టుదలకు సేవలకు ప్రజలు ఎస్సై కుశకుమార్ ను అభినందించారు గడచిన రాత్రి కూడా ఇదే తెగువ తో రాత్రి 11 గంటల సమయంలో వాగులో కొట్టుకుపోతున్న యువకుడిని సైతం రెవెన్యూ అధికారులు పోలీసులు అధికారులు కలిసి రక్షించారు.

# ఘనంగా వైయస్సార్ వర్ధంతి



వరంగల్ సిటీ, సెప్టెంబర్ 02 (ప్రజాజ్యోతి) :దివంగత నేత మాజీ ముఖ్య మంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలో ఘ నంగా నిర్వహించారు. సోమవారం డివిజన్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వ ర్యంలో స్థానిక నెహ్రూ జంక్షన్ లో వైయస్సార్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జోహార్ వై యస్సార్ అంటూ నినాదాలు చేసి ప్రజలకు ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. నేటికీ ఆయన అమలు చేసిన పథకాలనే ప్రస్తుత ప్రభుత్వాలు ఆచరిస్తున్నాయని తెలిపారు. ఈ కార్య క్రమం లో స్థానిక కాంగ్రెస్ నాయకులు జినుక రమేష్, శంకేసి అనిల్ కుమా ర్, బొలుగొడ్డు అనిల్, విలాసాగరం శ్రీనివాస్ (చిన్న), వడ్డే శిరీష్, పాలకుర్తి సుమన్, మునుకుంట్ల చంద్రమౌళి, కంచ మల్లయ్య, ఉప్పు నూతల శివ, ముల్కనూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# భారీగా వర్షం... భారీ నష్టం





## శ్రీ వెంకటేశ్వర పెస్టిసైడ్స్ షాపు లో భారీగా వరద ప్రభావం..

### సుమారు రూ.20 లక్షల ఆస్తి నష్టం..

### రికార్డులు సైతం తడిసిన వైనం

కేసముద్రం, సెప్టెంబర్ 02 (ప్రజాజ్యోతి): మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షం కారణంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో ప్రకృతి కన్నెర్ర చేసి బీభత్సమైన వర్షం కురవడం వలన సుమారు ఒక మీటరు లోతుతో వర్షపు నీరు ప్రవహించింది. ఈ నేపథ్యంలో శ్రీ వెంకటేశ్వర పెస్టిసైడ్స్ షాపు లోకి భారీగా వరద నీరు చేరడంతో షాపులోని పురుగుమందుల బస్తాలు , వ్యవసాయానికి ఉపయోగించే క్రిమిసంహారక మందులు , వర్షపు నీటికి తడిసి ఎరువుల బస్తాలు మొత్తం కరిగి నీరులా తయారయ్యాయి. సుమారు రూ. 20 లక్షల ఆస్తి నష్టం వాటిల్లిందని, రికార్డులు సైతం తడిసి ముద్దయ్యాయని పెస్టిసైడ్స్ యజమాని కోయగూరి యాకుబ్ రెడ్డి తెలిపారు. భారీవర్షం కారణంగా నష్టపోవడం జరిగిందని , వర్ష ప్రభావిత ప్రాంతాలను పరిశీలించడానికి వచ్చినటువంటి మంత్రి సీతక్క ఎంపీ బలరాం నాయక్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ జరిగే నష్టం గురించి తెలుసుకొని షాపులోని తడిసిన ఎరువుల బస్తాలను పరిశీలించడం జరిగిందని తెలిపారు. జరిగిన నష్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# రైతుల సొమ్ము రికవరీ చేస్తాం...

- అడ్డంకులు అన్ని తొలగాయి
- సహకార చట్టం ప్రకారం ప్రతి రూపాయి వసూలు చేస్తాం
- సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్



హన్మకొండ, సెప్టెంబర్02(ప్రజా జ్యోతి): రైతుల సొమ్ము దుర్వినియోగం చేసిన వారి నుండి ప్రతి రూపాయి రికవరీ చేస్తామని ఎల్కతుర్తి సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ అన్నారు. ది ఎల్కతుర్తి విశాల వ్యవసాయ సహకార సంఘం ఆవరణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీపతి రవీందర్ గౌడ్ మాట్లాడుతూ 2020 ఫిబ్రవరి 15న తమ పాలకవర్గం ఏర్పడిన నాటికి సంఘంలో రెండు కోట్ల నిధులు దుర్వినియోగం అయ్యాయని అప్పటికి పాత పాలకవర్గం పై అధికారులు విచారణ జరిపి గోలి రాజేశ్వరరావు 7 లక్షల 54 వేల ఐదు వందల రూపాయలు,సీఈఓ వినయ్ కుమార్ 32, 41,223 రూపాయలు, గోలి రాజేశ్వరరావు వినయ్ కుమార్ ఉమ్మడిగా 1,45,56,850 రూపాయలు, గోదం కీపర్ నవీన్ 9,58,802రూపాయలు దుర్వినియోగం చేసినట్లు సర్ చార్ట్ రిపోర్ట్ ఇచ్చారని తెలిపారు. తమ పాలకవర్గం ఏర్పడిన తర్వాత మొదటి జనరల్ బాడీ సమావేశంలో దుర్వినియోగం జరిగిన నిధులను రికవరీ చేయాలని రైతులు డిమాండ్ చేయగా తాము ప్రతి రూపాయిని రికవరీ చేస్తామని సభ్యులకు మాటిచ్చామని ఆ ప్రకారమే సర్ చార్టును పాస్ చేయించుకుని నిధులు దుర్వినియోగంకు పాల్పడిన గోలి రాజేశ్వరరావు,వినయ్ కుమార్, నవీన్ ల స్థిరాస్తులను బ్యాంకుకు అటాచ్ చేశామని అన్నారు. ఆ సంఘటనతో స్పందించిన నవీన్ 10 లక్షల రూపాయలు చెల్లించి విచారణ నుండి తప్పుకున్నారు. గోలి రాజేశ్వరరావు సర్ చార్ట్ ను సవాల్ చేస్తూ 2021లో కోపరేటివ్ ట్రిబునల్ కోర్టుకు వెళ్లారని విచారణ జరిపిన ట్రిబునల్ కోర్టు నిధుల దుర్వినియోగం నిజమే అని తేల్చి 15 శాతం వడ్డీతో కలిపి చెల్లించాలని ఆదేశించిందని తెలిపారు. దానిని సవాలు చేస్తూ గోలి రాజేశ్వరరావు హైకోర్టులో ఫిల్ దాఖలు చేయడంతో పాటు తన కేవలం 70 లక్షలు మాత్రమే దుర్వినియోగంలో ఉన్నానని తెలపడంతో దానిలో 50 శాతం 35 లక్షలను నాలుగు వారాల లోపు చెల్లించాలని కోర్టు ఆదేశాలు ఇవ్వగా మార్చి 5 2024న గోలి రాజేశ్వరరావు 5 లక్షల రూపాయలు, మార్చి 27, 2024 న నాలుగు లక్షల రూపాయలు చెల్లించడంతోపాటు మిగతా డబ్బులకు చెక్కులు ఇచ్చారు కానీ అకౌంట్ లో డబ్బులు లేని కారణంగా అవి పాస్ జరగలేదు. దానితో సంఘం తరఫున మళ్లీ హైకోర్టుకు వెళ్ళగా గోలి రాజేశ్వరరావు వేసిన ఫీల్ ను కొట్టివేయడం జరిగిందని రవీందర్ గౌడ్ తెలిపారు. దుర్వినియోగమైన 1,95,11,375 రూపాయల నుండి నవీన్ చెల్లించిన పది లక్షల పోగా మిగతా 1,85,11,375 రూపాయలను గోలి రాజేశ్వరరావు, వినయ్ కుమార్ ల నుండి సహకార చట్టం ప్రకారం నోటీసులు ఇచ్చి వసూల్ చేస్తామని అన్నారు. పార్టీలు, రాజకీయాలకతీతంగా రైతుల సొమ్ము రికవరీ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ శేషగిరి , డైరెక్టర్లు ముప్పు మహేందర్, రాజిరెడ్డి, సమ్మయ్య, శ్రీనివాస్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల వలన నష్టపోయిన పంట క్షేత్రాల సందర్శన..



### మండల వ్యవసాయ అధికారి బానోత్ వెంకన్న

కేసముద్రం ,సెప్టెంబర్ 02( ప్రజాజ్యోతి): కేసముద్రం మండలం లోని ఆయా గ్రామాలలో అధిక వర్షాల వలన నష్టపోయిన వరి పంట క్షేత్రాలను మండల వ్యవసాయ అధికారిబానోత్ వెంకన్న సోమవారం సందర్శించి తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు అధిక వర్షాల దృష్ట్యా వరి పత్తి మొక్కజొన్న మొదలగు పంటలలో నీటి నిలువ లేకుండా చూసుకోవాలని, నీరు నిలవ ఉంటే మురుగు నీటి కాలువల ద్వారా బయటకు పంపిం చాలని సూచించారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన అనంతరం పత్తి చేను లో 30 కేజీల యూరియా, 20 కేజీల ఫాటోస్ వేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రాజేందర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రజక కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి.

### కృతజ్ఞతలు తెలిపిన రజక సంఘం నాయకులు.





భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 2 .:సోమవారం రోజు నస్థానిక జవహర్ నగర్ 27వ వార్డులో నివాసం ఉంటున్న రజక కులస్తుడైన పున్నం కుమారస్వామి కూలి పనులు చేసుకుంటూ, ప్రమాదవశాత్తు బిల్డింగ్ పై నుండి కింద పడటం జరిగింది. దీంతో అతనికి గాయాల పాలవడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి అతనిని పరామర్శించి ,అతనికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి ధైర్యం చెప్పడం జరిగింది. ఈ విషయంపై మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి కి భూపాలపల్లి పట్టణ అర్బన్ రజక సంఘం తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నామని రజక సంఘం అర్బన్ అధ్యక్షుడు వైనాల శోభన్ బాబు తెలిపారు. వైస్ చైర్మన్ వెంట రజక సంఘం నాయకులు కౌన్సిలర్ మంజంపల్లి మురళి గారు ఉన్నారు.

## భారీ వర్షానికి కుప్ప కూలిన ఇల్లు



ఇనుగుర్తి సెప్టెంబర్ 02 (ప్రజా జ్యోతి):గత రెండు మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి ఇనుగుర్తి గ్రామానికి చెందిన గబ్బటి వెంకటలక్ష్మి ఇల్లు నాని కుప్ప కూలింది.సమయానికి ఇంట్లో ఎవరు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని కుటుంబ సభ్యులు భావిస్తున్నా రు.సమాచరం తెలుసుకున్న డిప్యూటీ తహశీల్దార్ తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలను సేకరించారు

# కొట్టుకుపోయిన బ్రిడ్జి... భయాందోళనలో గ్రామస్తులు

- వర్షపు వరదకు కొట్టుకుపోయిన బ్రిడ్జి క్రింది భాగం
- కొట్టుకుపోయిన సీతారాంపురం రోడ్డు మార్గం
- బ్రిడ్జి శిథిలవ్యవస్థలో ఉందని పలు సార్లు ప్రజా ప్రతినిధులకు,అధికారులకు విన్నవించుకున్న పట్టించుకోలేదు





ఇనుగుర్తి సెప్టెంబర్ 02 (ప్రజా జ్యోతి):మండలం నుండి లాలుతండ మీదుగా అన్నారం వెళ్ళె మార్గంలో గల గుంటి చెరువు సమీపంలోని బ్రిడ్జి గత రెండు,మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి వరుద నీరు ప్రవహించడంతో బ్రిడ్జి క్రింది భాగం కొట్టుకొవడంతో లాలుతండ గ్రామస్తులుఆందోళనచెందుతున్నారు.అన్నారం,మెచిరాజుపల్లి,లాలుతండ గామ రైతులు మార్కెట్ కు సరుకులను తరలించాలంటే ఇదే రోడ్డు మార్గం వారికి దిక్కు.లాలుతండ గ్రామస్తులు నిత్య అవసరాలకు సైతం ఇనుగుర్తికి రావాల్సిందే కాని బ్రిడ్జి కుంగిపోవడతంతో రాకపోకలు నిలిచిపోయాయి.బ్రిడ్జి శీథిలవ్యవస్థలో ఉందని పలు సార్లు ప్రజా ప్రతిని ధులకు,అధికారులకు విన్నవించుకున్న పట్టించుకోలేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైన స్థానిక ప్రజా ప్రతినిధులు,అధికారులు స్పందించి బ్రిడ్జి నిర్మించాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.అంతే కాకుండా ఇనుగుర్తి నుండి సీతరాంపురం వెళ్ళె రోడ్డు వరదతో కొట్టుకుపోవడంతో రాకపోకలు నిలిచాయి

# వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి



ఏఎస్పీ ఏటూరు నాగారం శివమ్ ఉపాధ్యాయ

ఏటూరునాగారం, సెప్టెంబర్ 2, (ప్రజా జ్యోతి) : వినాయకుడి మం డపాలు ఏర్పాటు చేసే వారుప్రశాంతత వాతావరణంలో శాంతియుతంగా గణేష్ నిమజ్జనం ఉత్సవాలు జరుపుకోవాలనిగణేష్ మండపం వద్ద జాగ్రత్తలను ఏ ఎస్పీ ఏటూరు నాగారం శివమ్ ఉపాధ్యాయ తీసుకోవాలని స్పష్టం చేశారు.ములుగు జిల్లా ఎస్పీ శబరిష్ ఆదేశాల మేరకు ఏటూరు నాగారం ఏ ఎస్పీ కార్యాలయంలో సోమవారం సిఐ అనుముల శ్రీనివాసు. ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో పీస్ సమావేశం నిర్వహించారు.సెప్టెంబర్ 7 నుండి 17వరకు నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని గణేష్ మండపాల వద్ద ఏలాంటి అల్లర్లు గొడవలు జరగకుండా ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు. పుర ప్రముఖులు. భక్తి శ్రద్ధలతో ఉత్సవాలు జరుపుకోవాలని అన్నారు. గణేష్ మండపం ఏర్పాటు చేసేవారు పోలీసుల అనుమతి అవసరం లేదుని. ఆయా గ్రామాల వారిగా వినాయకుని ఏర్పాటు చేసే వారు సమాచారం పోలీస్ స్టేషన్లో అందించాలన్నారు, రాత్రి 10 దాటి ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా వ్యవహరిస్తే చర్యలు తీసు కుంటామన్నారు.. ఎలాంటి ఇబ్బందులు తలెత్తినఏటూరు నాగారం పోలీస్ స్టేషన్ కు 100కాల్ చేయాలన్నారు.గణేశుడి నిమజ్జనం రోజు పాటించాల్సిన నిబంధనలు వివరించారు మండపాలతో రోడ్డు మొత్తం బ్లాక్ చేయొద్దుకనీసం టూ వీలర్ వెళ్లేందుకైనా దారి ఇవ్వాలి. DJలకు అనుమతి లేదు.రాత్రి 10 దాటిన తర్వాత మైక్లు ఆఫ్ చేయాలి.సీసీ కెమెరాలు బిగించుకోవడం మేలు అన్నారు ఫైర్ సేఫ్టీ కూడా తప్పక పాటించాలని, శాంతియుత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పెద్దలు యువజన సంఘాల నాయకులు. చిటపట రఘు. అయుబ్ ఖాన్. గంపల శివకుమార్. వావిలాల చిన్న ఎల్లయ్య. పోలబోయిన గోపాల్. ఎల్లయ్య. వంగపండ్ల రవి. గౌస్ పాషా. కిరణ్ కుమార్. గోగు సతీష్ కుమార్బీతదితరులు పాల్గొన్నారు.



## బొమ్మల గుడిలో శివయ్యకు అన్న పూజ






వరంగల్ సిటీ, సెప్టెంబర్ 02(ప్రజాజ్యోతి) :వరంగల్ అండర్ రైల్వే గేట్ పరిధి కరీమాబాద్ లోని శ్రీ కాశీ విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానం (బొమ్మల గుడి) లో శ్రావణ మాస సోమావతి అమావాస్య పర్వదినాన ఆలయంలో పరమశివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కాపర్తి శంకర్ శర్మ, శివశర్మ ఆధ్వర్యంలో అన్న పూజ జరిపారు. ఆదిశక్తీశ్వరుడైన పరమశివుడికి అన్నపూజ నిర్వహిస్తే కనుక కర్తకు ఎల్లపుడు అన్నపానాదులకు లోటుండదని అందరి విశ్వాసం. కాబట్టి భక్తులు అన్నపూజ కార్యక్రమంలో భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు వోగిలిశెట్టి అనిల్ కుమార్, ఆలయ క్లర్కు సరిత, సేవకులు బొమ్మల శ్వేత, పుప్పాల సంజీవ్ మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పర్వతగిరి లో ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ఏటీఎం సేవలు కొనసాగించాలి




పర్వతగిరి, సెప్టెంబర్ 02 (పర్వతగిరి) :పర్వతగిరి మండల కేంద్రం లో ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ఎటిఎం సేవలు లేక ఇబ్బందులు పడుతున్నా మండల ప్రజలు. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకులో ఎ కౌంటు ఓపెన్ చేశామంటే ఇబ్బందుల పాలు కాక తప్పదని ప్రస్తుత మండల ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు ఖాతాదారులు అంటున్నారు. ఈరోజుల్లో ఏ బ్యాంక్ అయితే నేమి ఏటీఎం కార్డు తప్పనిసరి విని యోగిస్తున్నారు. మండల కేంద్రంలో ఉన్నటువంటి ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకులో అకౌంట్ ఓపెన్ చేశామంటే ఏటీఎం కార్డు వచ్చిందంటే? ఏటీఎం ఇన్ జనరేట్ చేసుకోవడానికి వరంగల్ లేదా పక్క మండలాలకు వెళ్ళవలసి దుస్థితి ఏర్పడుతుందని వినియోగ దారులు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో కాకుండా మండల కేంద్రంలో కూడా ఇండియన్ ఓవర్సీస్ ఏటీఎం సేవలు నిర్వహించకపోవడం బ్యాంకు అధికారుల నిర్లక్ష్యమని ఖాతాదారులు మండిపడుతున్నారు. కనీసం మండల కేంద్రంలోనైనా ఇండియన్ ఓవర్సీస్ ఏటీఎం సేవ లు కొనసాగించాలని ఖాతాదారులు అధికారులను కోరనైనది. లేని చో తదితర బ్యాంకులలో నూతన ఖాతాలను ఓపెన్ చేసి సేవలను వినియోగించుకోవడానికి సిద్ధమైనట్లు వారు తెలిపారు. మండల కేంద్రంలో వేరే బ్యాంకులో లేక స్థానికంగా ఉన్నటువంటి ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకులో అత్యధికంగా ఎకౌంట్లో ఓపెన్ చేసి ఖాతాలు నిర్వహిస్తున్నటువంటి ప్రజలకు ఏటీఎం సేవల కోసం పక్క మండలాలను సాంప్రదించక తప్పడం లేదని మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే మండల కేంద్రంలో ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ఎటిఎం సేవలను కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.

# 41వ డివిజన్ లో బిజెపి సభ్యత్వ సన్నాహక సమావేశం



వరంగల్ సిటీ, సెప్టెంబర్ 02 (ప్రజాజ్యోతి) :గ్రేటర్ వరంగల్ 41వ డివిజన్ లో సోమవారం బిజెపి సభ్యత్వ నమోదు కార్యశాల- 2024 సన్నాహక సమావేశంను నిర్వహించారు. డివిజన్ అధ్యక్షుడు కర్నే వాసుదేవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కనుకుంట్ల రంజిత్, జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నె రవీందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తలు సభ్యత్వ నమోదులో క్రియాశీలకంగా వ్యవహరించాలన్నారు. బూత్ అధ్యక్షులు ప్రతి బూత్ పరిదిలో 200పైగా సభ్యత్వాలు నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు గందె గోపి, సాంబరాజు, మురళీకృష్ణ, జనార్ధన్, సుదర్శన్, రమేష్, తిరుపతి మరియు సీనియర్ నాయకులు మంద బాబురావు, దేవేందర్, మురళి, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గుల్లపల్లి భార్గవ్ జన్మదిన వేడుకలు...



- నగరంలో పలు సేవా కార్యక్రమలు

హన్మకొండ, సెప్టెంబర్02 : హనుమకొండ ప్రాంతానికి చెందిన గుల్లపల్లి భార్గవ్ 34వ జన్మదినం సందర్భంగా ఆయన మిత్రులు, కుటుంబ సభ్యులు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భార్గవ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తన జన్మదినం సందర్భంగా పేదవారికి సహాయం చేయాలనే తపనతో ఏదో ఒక కార్యక్రమం చేయడం జరుగుతుంది అన్నారు. దానిలో భాగంగానే ఈ సంవత్సరం వేయి స్తంభాల గుడి, హనుమకొండ బస్ స్టాండ్, శ్రీదేవి ఏషియన్ మాల్ సాయిబాబా టెంపుల్, వరంగల్ రైల్వే స్టేషన్ దగ్గరలో 200 మందికి బిర్యానీ పాకెట్లను అందజేశావని తెలిపారు. అదేవిధంగా నిరుపేద కుటుంబానికి చెందిన వారికి దుస్తులను అందించడంతోపాటు స్మశానంలో ఉండే కాటికాపరి కుటుంబానికి బియ్యం బస్తా అందించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు కూడా తమ పుట్టినరోజు వేడుకలను పబ్బులకు, దావతులకు కాకుండా పేదవారికి సహాయం చేసే విధంగా తోడ్పడాలని ఆయన కోరారు.

# దేవరుప్పుల: రేషన్ బియ్యం పట్టివేత,

వ్యక్తిపై కేసు నమోదు



దేవరుప్పుల సెప్టెంబర్ 2, (ప్రజాజ్యోతి):అక్రమంగా నిల్వ చేసిన 10 క్వింటాల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని వ్యక్తిపై చేసిన నమోదు చేసిన ఘటన దేవరుప్పులలో జరిగిం ది. ఎస్సై సృజన్ కుమార్ వివ రాల ప్రకారం.. మండలంలోని ధరావత్ తండాకు చెందిన ధరావత్ నిమ్మ అనే వ్యక్తి బియ్యాన్ని డంప్ చేయగా విశ్వసనీయ సమాచారం మేరకు సోమవారం దాడులు నిర్వహించి బియ్యాన్ని పట్టుకున్నారు. ఇంకా ఎవరైనా ఇలాంటి ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మాజీ సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి సేవలు మరువలేనివి

**వైయస్ ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త పని చేయాలి**

**ఘనంగా వైఎస్ ఆర్ కు నివాళులు**

**కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి**



బచ్చన్నపేట సెప్టెంబర్ 02 (ప్రజాజ్యోతి): మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి.ఉమ్మడి, రాష్ట్రానికి చేసిన సేవలు మరువ లేనివని,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి అన్నారు. సోమవారం అయన 15 వ వర్ధంతిని పురస్కరించుకొని బచ్చన్నపేట మండలకేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైయస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో రాజశేఖర్ రెడ్డి నిరుపేదల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని కొనియాడారు. విద్యార్థుల కోసం ఫీజు రీయింబర్స్?మెంట్,ఉచిత వైద్యం కోసం ఆరోగ్యశ్రీ పథకాలను రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టి ఉమ్మడి రాష్ట్ర ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లగోని బాలకిషన్ గౌడ్, మాసపేట రవీందర్ రెడ్డి, ఈదులకంటి వెంకట్ రెడ్డి, అవధూత శ్రీనివాస్,మహిపాల్ రెడ్డి,శ్రీధర్,దిడ్డిగ.రమేష్, మహేందర్,రామ్మోహన్ రెడ్డి, చంద్రారెడ్డి మల్లారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, కొయ్యడ శ్రీనివాస్,మహిళా నాయకులు తది తరులు పాల్గొన్నారు.

---

# విద్య,వైద్యం,వ్యవసాయ రంగాలను సంఘాటితం చేసిన నాయకుడు వైస్సార్..

- భౌతికంగా అయన లేకున్నా నైతికంగా వైస్సార్ ఆశయాలను కొనసాగిస్తాం...
- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

వైస్సార్ 15వ వర్ధంతి సందర్భంగా డీసీసీ భవన్ లో ఘనంగా నివాళి



హన్మకొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్02(ప్రజా జ్యోతి):విద్య, వై ద్యం, వ్యవసాయం రంగాలను సంఘాటీతం చేస్తూ పేదప్రజల పక్షాన నిరంతరం సంక్షేమ పథకాలను అందించిన నాయకుడు యేదుగుటి సంధింటి రాజశేఖర్ రెడ్డి అని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గుర్తు అన్నారు. సోమవారం దివంగత ముఖ్యమంత్రి వైస్సార్ 15వ వర్ధంతి సందర్భంగా హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అయన చిత్రపటానికి ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, వరంగల్ డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ తో కలిసి పూలమాల వేసి నివాళీలు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు ఆరోగ్య శ్రీ పథకాన్ని, ఉచితంగా 108సేవలను ప్రారంభించారాని అన్నారు. వైస్సార్ ఆశయాలను తెలుగు రాష్ట్రాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యాకర్తలు తుచ తప్పకుండ పాటిచాలని కోరారు.వైస్సార్ ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేసి మొదటి సంతకం ఉచిత విద్యుత్తు పై పెట్టిన జ్ఞాపకం రాష్ట్రంలోని రైతుల మదిలో ఇంకా ఉందన్నారు. కాంగ్రేస్ పార్టీ నాయకత్వంలో బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని పేర్కొన్నారు.వైస్సార్ భౌతికంగా మన మధ్యలో లేకున్నా వారి నైతికంగా వారి ఆశయాలను కొనసాగిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఆమరణ దీక్ష చేపట్టిన చాపర్తి కుమార్ గాడ్గే

- మద్దతు పలికిన తెలంగాణ బీ.సీ ప్రజా సంఘం రాష్ట్ర నేత ఆదేపు నగేష్
- జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నూరా సంపత్ కుమార్, బి.ఎల్.ఎఫ్. వరంగల్ ఇన్చార్జ్ ఐతం నగేష్



వరంగల్ సిటీ, సెప్టెంబర్ 02 (ప్రజాజ్యోతి) :బి.సి నాయకుడు చాపర్తి కుమార్ గాడ్గే బి.సి వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకై గత 9 రోజుల నుండి వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ వద్ద ఆమరణ దీక్ష చేస్తున్నాడు. ఇట్టి దీక్షకు మద్దతుగా సోమవారం ఎన్.ఎచ్.ఎం. రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ (ఎఐటియూసీ) నూరా సంపత్ కుమార్, బి.ఎల్.ఎఫ్ వరంగల్ ఇన్చార్జ్ ఐతం నగేష్, తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదేపు నగేష్ సందర్శించి వారి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 42 శాతం బి.సి రిజర్వేషన్ అమలు న్యాయబద్ద డిమాండ్ అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వము వెంటనే బి.సి రిజ ర్వేషన్ అమలు చేస్తామని హామీ ఇచ్చి దీక్ష విరమింప చేయాలనీ డిమాండ్ చేశారు. చాపర్తి కుమార్ ఆరోగ్యం క్షీణించి అపాయము జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతిని ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.

నర్సంపేట/ప్రజాజ్యోతి : నర్సంపేట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్ ఆధ్వర్యంలో మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 15వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తక్కలపల్లి రవీందర్రావు పాల్గొని మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వ్యవహరించిన డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడని ముఖ్యంగా పేద ప్రజల ఆశాజ్యోతి గా నిలిచాడని అన్నారు.రాజశేఖర్ రెడ్డి పరిపాలన కాలంలో ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, పేద విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, 108 అంబులెన్స్, జలయజ్ఞం, రైతులకు రుణమాఫీ వంటి కార్యక్రమాలు ఈరోజుకు ప్రజల గుండెల్లో నిలిచాయని అన్నారు, రాజశేఖర్ రెడ్డి పరిపాలన భవిష్యత్తు తరాలకు ఆదర్శమని వారి మార్గంలో నడుస్తూ వారి ఆశయాలను కొనసాగిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఓబీసీ అధ్యక్షులు ఓర్సు తిరుపతి నర్సం పేట పట్టణ మాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతి వరంగల్ జిల్లా మహిళా ప్రధాన




కార్యదర్శి పద్మాభాయ్ పట్టణ మహిళా అధ్యక్షురాలు నూనె పద్మ మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకూబ్ రెడ్డి, మాజీ మండల వైస్ చైర్మన్ చింతల సాంబా రెడ్డి, , మార్కెట్ కమిటీ డైరెక్టర్ మధుకర్ రతన్ కుమార్ పట్టణ ప్రధాన కార్యదర్శి మాదాసి రవి అధికార ప్రతినిధి గుంటి వీర ప్రకాష్ పాడెపురమ బాణాల ప్రసన్న శ్రీనివాస్ సునీత దేశి లక్ష్మి బాబురావు గాజుల రమేష్ మెరుగు సాంబయ్య రమేష్ లక్ష్మారెడ్డి రాజేశ్వరరావు, కొలువుల వెంకన్న సుధాకర్ కొయ్యడి సంపత్ గంధం నరేందర్ తాకరాజు సాయి పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# కోనారెడ్డి చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు

### ఇల్లంద గ్రామంలో లోతట్టు ప్రాంత ప్రజలను పరామర్శ

### వరద కాలువను కోమటికుంటలోకి మళ్లించాలని అధికారులకు ఆదేశాలు

వర్ధన్నపేట సెప్టెంబర్ 02 (ప్రజా జ్యోతి): వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం లో గత రెండు రోజుల నుండి కురుస్తున్న అకాల వర్షాలకు వర్ధన్నపేట మండల కేంద్రంలోని కోనారెడ్డి చెరువు కాలువ నుండి వస్తున్న నీళ్లు, దమ్మన్న పేట నుండి వస్తున్న నీళ్లతో కొనారెడ్డి చెరువు లోకి నీళ్ళు రావడంతో రెండు చోట్ల నుండి బుంగ పడిన విషయం తెలుసుకొని సోమవారం కొనారెడ్డి చెరువును పరిశీలించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు . అనంతరం కోనారెడ్డి చెరువు కట్టకు బుంగ పదిన ఆ ప్రాంతాలను పరిశీలించి గత ప్రభుత్వం చెరువు మరమత్తు పేరుతో కోట్ల రూపాయల దండుకొని చెరువు కట్టను నిర్వీర్యం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో రైతుల సంక్షేమం కోసం శాశ్వత పరిష్కారం కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి 100 కొట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి సిఎన్ఎస్ పద్ధతి ద్వారా కట్టను నిర్మిస్తము. మత్స్యకారుల సోదరుల కుటుంబాలు చెరువు పైన ఆధారపడి ఉన్నారు. అలాగే మిని ట్యాంక్ బండ్ గా సుందరీకరణ చేస్తే పర్యాటక కేంద్రంగా ఉంటుందని ఎమ్మెల్యే వారికి హామీ ఇవ్వడం జరిగింది...

ఇల్లంద లో లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే : లోతట్టు ప్రాంతాలు చెరువులను తలపించాయి . దీంతో విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే కే అర్ నాగరాజు స్థానిక నాయకులు అధికారులతో కలిసి గ్రామం లో లోతట్టు ప్రాంతాలు పరిశీలించారు. గ్రామం లోని ఏస్



సి కాలని ఇండ్ల లోకి నీరు చేరిన బాధితులను పరామర్శించారు. అనంతరం ఊర చెరువు కట్ట ను పరిశీలించి గాటేరు కాలువ , మత్తడి, తూము కాలువ పరిశీలించి అధికారులకు మరమ్మత్తు పనులు చేయాలని సూచించారు. అలాగే వర్షం వల్ల గ్రామం లో నీరు రాకుండా ఉండేందుకు కోమటి కుంట వద్ద కాలువ పనులు చేయాలని కడారి గూడెం వెళ్ళే రహదారి నుంచి వచ్చే నీటిని ఎక్కడ ఆగకుండా కాలువ వెడల్పు చేసే విధంగా చూడాలని అధికారులకు ఆదేశించారు . ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ, మున్సిపల్ చైర్మన్ ఆంగోతు అరుణ, ఇరిగేషన్ డి ఈ రాజు కుమార్, ఏ ఈ అమర్నాథ్, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు...

## దివంగత నేత వైఎస్సార్‌కు ఘన నివాళి..

గార్ల, సెప్టెంబర్ 02(ప్రజా జ్యోతి) : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 15వ వర్ధంతి వేడుకలను మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం గార్లలో ఘనంగా నిర్వహించారు గార్ల బస్టాండ్ సెంటర్లో రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలతో ప్రజల మనసుల్లో చిరస్మరణీయమైన స్థానాన్ని సంపాదించారు రాజశేఖర్ రెడ్డి ఎల్లకాలము ప్రజల మనసులోనే ఉంటారని ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భుక్యా నాగేశ్వరరావు, గార్ల మాజీ సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, కోల కుమార్ గౌడ్, లెనిన్, తోడేటి శ్రీను గౌడ్, పిల్లలమర్రి వీరస్వామి, ఇమ్రాన్, గంధసిరి వీరన్న, కాగితాల నరేందర్, నాగరాజు, కడియం వెంకన్న, నాగభూషణం, అస్మత్, కొండ నాగేశ్వరరావు, మోత్కూరి మొగిలి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# త్రిపుర వరద బాధితుల సహాయార్థం రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో సహాయం...



### - గవర్నర్ ఛాయాచిత్రాన్ని ఆయనకు బహుకరించిన ఇవి.శ్రీనివాస్ రావు

హన్మకొండ, సెప్టెంబర్02(ప్రజా జ్యోతి):త్రిపుర వరద బాధితుల సహాయార్థం తెలంగాణ రాష్ట గవర్నర్ మరియు రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు జిష్ణు దేవ్ వర్మ పిలుపు మేరకు రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ అధ్వర్యంలో 1000 కుటుంబాలకు సరిపడా నిత్యావసర సరుకులు, దుస్తులు, వంట సామాగ్రిని త్రిపుర రాష్ట్రానికి తరలించే కార్యక్రమాన్ని రాష్ట గవర్నర్, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు జిష్ణు దేవ్ వర్మ స్వయంగా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిష్ణు దేవ్ వర్మ ఛాయాచిత్రాన్ని రెడ్ క్రాస్ రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు గవర్నర్ కు బహుకరించారు. అనంతరం గవర్నర్ మాట్లాడుతూ తెలంగాణ జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ డొనేషన్ లో ముందంజలో వుందన్నారు జిల్లాలో జూనియర్, యూత్ రెడ్ క్రాస్ ను బలోపేతం చెయ్యాలని ఇందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు.ఈ కార్యక్రమం లో గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ బి. వెంకటేశం, తెలంగాణ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ అజయ్ మిశ్రా, ప్రదాన కార్యదర్శి ఎ. శ్రీరాములు, వివిధ జిల్లాల చైర్మన్లు, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజం కోసం సహకరించాలి.



### అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్

రఘునాథపల్లి సెప్టెంబర్ 02: (ప్రజాజ్యోతి) : ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రజలు సహకరించాలని అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్ అన్నారు. మండల కేంద్రంలోని ఆర్ వి ఎస్ కాంప్లెక్స్ సమీపంలో డ్రైనేజ్ సమస్య తలెత్తగా పంచాయతీ కార్మికులు మరమ్మతులు చేపట్టారు. ఈ మేరకు అడిషనల్ కలెక్టర్ రోహిత్ స్తింగ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్లాస్టిక్ వాడడం ఎక్కువ అయిందని దీంతో ఎక్కడ చూసినా ప్లాస్టిక్ బాటిల్ కవర్లు కనిపిస్తున్నాయని అన్నారు. ప్లాస్టిక్ బాటిల్ కవర్లు రోడ్ల మీద పడవేయొద్దని గ్రామపంచాయతీ సరఫరా చేసిన తాడి పొడి చెత్తబుట్టలో వేసి గ్రామపంచాయతీ ట్రాక్టర్ ఇంటికి రాగానే అందులో వేయాలని సూచించారు. ప్లాస్టిక్ వాడకంపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అవసరమైతే ప్లాస్టిక్ రోడ్డుపై ఎస్తే వారిని గుర్తించి జరిమానాల విధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఇన్చార్జి తహసిల్దార్ విమల, పంచాయతీ కార్యదర్శి కవిత, మాజీ సర్పంచి పోకల శివకుమార్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మనుషులకు ప్రాణవాయువుగా నిలిచే మొక్కలు గ్రామపంచాయతీ ట్రాక్టర్ కి అంకితం,



శాయంపేట, సెప్టెంబర్ 02 ప్రజా జ్యోతి : మనుషులకు ప్రాణవాయువుగా నిలిచే మొక్కలను గ్రామపంచాయతీ కార్యదర్శి, మరియు ఫీల్డ్ అసిస్టెంట్,నిర్లక్ష్యంతో అట్టి మొక్కలను గ్రామపంచాయతీ ట్రాక్టర్ కు అంకితం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కోట్ల రూపాయలను ఖర్చు చేస్తూ గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. కానీ, శాయంపేట మండలం నేరేడుపల్లి గ్రామంలో మాత్రం శూన్యంగా మారింది.మొక్కలని పరిరక్షించకుండా నిర్లక్ష్యంగా వదిలేశారు. ఇంటింటికి మొక్కలను పూర్తిగా పంచకుం డా, మిగిలిన మొక్కలను కాపాడకుండా గ్రామపంచాయతీ ట్రాక్టర్ లోనే ఉంచి మరచి పోవడంతో . అవి ఎండిపోయాయి, వీరి నిర్లక్ష్యం వల్ల ఇంకెన్ని మొక్కలను నాశనం చేశారో ? గ్రామంలో కూడా చెత్త సేకరణ కూడా అంతంత మాత్రమే ఉండడంతో గ్రామంలోని వీధులు అశుభ్రంగా ఉండిపోయాయి, రోడ్డు సైడ్ పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి పోయాయి, వర్షాలు కురుస్తుండడంతో చెత్త సేకరణ చేయక పోవడంతో తడిసిపోయి అశుభ్రంగా మారిపోయింది. ఇకనైనా గ్రామ పంచాయతీ కార్యదర్శి గ్రామంలోని సమస్యలు తెలుసుకుని గ్రామాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్లాలని ప్రజలు కోరుకుంటున్నారు.

### డీజేలకు ఎలాంటి అనుమతులు ఉండవు: ఎస్సై



దేవరుప్పుల సెప్టెంబర్ 2, (ప్రజాజ్యోతి):-ఫంక్షన్ హాల్స్ లో డీజేలకు ఎలాంటి అనుమతులు ఉండవని, లౌడ్ స్పీకర్లు కూడా రాత్రి 10 గంటల వరకు మాత్రమే అనుమతి ఉంటుందని దేవరుప్పుల ఎస్సై సృజన్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ ఫంక్షన్ హాల్ యజమానులకు సోమవారం నోటీసులను అందించారు. క్రాకర్స్, టపాసులు లాంటివి వాటికి కూడా ఎలాంటి అనుమతులు ఉండవు అని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు వూగా మునీత జన్మదిన వేడుకలు.



రాయపర్తి మండలం సెప్టెంబర్ 2 ప్రజా జ్యోతి.: రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మండల మహిళా అధ్యక్షురాలు ఊగ మూనీత జన్మదినోత్సవ వేడుకలల్లో బాగంగా ,కేక్ కట్ చేయించి శాలువాతో సన్మానించి, ఘనంగా జన్మ దిన వేడుకలు నిర్వహించి, శుభాకాంక్షలు తెలిపినరాయపర్తి మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్య నాయక్ గబ్బెట బాబు,నాయకులు,యూత్ నాయకులు, కార్యకర్త లు, మాజీ ప్రజా ప్రతినిధులు. తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలతో తెగిన బుంగలను గండ్లను పూడ్చి కాలువలను చెరువులను మరమ్మత్తు చేయాలి

**భారీ వర్షాలతో నష్టపోయిన రైతులను, బాధితులను ఆదుకోవాలి**

**ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో వర్షాలతో తెగిన కాలువలను పరిశీలించిన బృందం**



నర్సంపేట/ప్రజాజ్యోతి : అధిక వర్షాలతో తెగిన కాలువలను చెరువులను తక్షణమే మరమ్మత్తు చేసి నీరు వృధా కాకుండా చర్యలు చేపట్టాలని అలాగే పంటలను నిరాశ్రయులైన బాధిత కుటుంబాలను గుర్తించి ఆదుకోవాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. ఈరోజు ఎంసీపీఐ(యు) నర్సంపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో నష్టపోయిన రైతుల పంటలను తెగిన ఎస్సారెస్పీ కాలువలను పరిశీలించారు.ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ ఒకవైపు పాలకుల విధానాలతో ఉత్పత్తి ఖర్చులు పెరిగి పండించిన పంటలకు సరైన మద్దతు ధర లేక ఇబ్బందులు పడుతున్న రైతులకు ప్రకృతి సైతం కన్నెర్ర చేసి పంట నష్టానికి కారణం కావడం బాధాకరమని గత నాలుగు రోజుల నుండి కురుస్తున్న వర్షాలతో జనజీవనం అస్తవ్యస్తంగా మారిందని రైతులు వేసిన పంటలు చేతికందే దశలో పత్తి మొక్కజొన్న దెబ్బతింటున్నాయని వరి నీట మునిగిందని, గ్రామాల్లో పట్టణాల్లో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక ఎక్కడి వర్షపు నీరు అక్కడే నిలిచి ఒకచోటి నుంచి ఇంకో చోటికి వెళ్లడానికి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వాలు లక్షల కోట్ల రూపాయల బడ్జెట్లు ఎక్కడికి పోతున్నాయో ఎవరికోసం ఖర్చు చేస్తున్నారో అర్థం కాని స్థితి నెలకొన్నదని, నాసిరకం పనులతో కాలువలు రోడ్లు చెరువులు కుంటలు తెగిపోతున్నాయని వాటిని పట్టించుకునే నాధుడే లేడని మభ్యపెట్టి హామీలతో ఓట్లు దండుకొని గెలిచాక సంపాదనే ధ్యేయంగా పనిచేస్తున్న తీరు చాలా ఆందోళన కలిగిస్తుందని గతంలో అమరజీవి అసెంబ్లీ టైగర్ మద్ది కాయల ఓంకార్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నీతిగా నిజాయితీగా ప్రజలకు అవసరమైన పనులను ఎంతో నాణ్యతగా చేయించారని ప్రస్తుతం అది కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీరాం సాగర్ డిబిఎం 38 కాలువ ద్వారా నల్లబెల్లి దుగ్గొండి మండలాల రైతులకు సుమారు 15వేల ఎకరాలకు పైగా సాగునీరు అందిస్తున్నట్లు కాగితాలలో చూపించిన ఆచరణలో పిల్ల కాలువలే లేవన్నారు. మరమ్మత్తులు నిర్మాణాల కాంట్రాక్టుల పేరుతో డబ్బులు దండుకోవడమే పనిగా పాలకులు పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా చిత్తశుద్ధితో భారీ వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని బాధిత కుటుంబాలను క్షేత్రస్థాయిలో గుర్తించి ఆదుకోవాలని అదే సందర్భంలో తెగిన కాలువలను చెరువులను తక్షణమే పూడ్చి ఎస్సారెస్పీ డిబిఎం 38 కాలువలను నాణ్యమైన మరమ్మత్తులు చేసి రైతులకు ప్రత్యక్షంగా నీళ్లు అందించే విధంగా ఫీడర్ చానల్స్ నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు నాగెల్లి కొమరయ్య డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ నల్లబెల్లి మండల సహాయ కార్యదర్శి మార్త నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# యువ వ్యవసాయ శాస్త్రవేత్త గిరిజన ముద్దు బిడ్డా " డా. అశ్విని నునావత్

**నివాళులు అర్పించిన గిరిజన లంబాడీల( బంజారాల) ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు "డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్"**

ఆకేరు.. అశ్విని ని మింగేసింది.. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెం బ్రిడ్జ్ వద్ద కారు ఆకేరులో పడిపోయిన సంఘటనను, కారుతోపాటు, తండ్రి,కూతురు గల్లంతైన ఘటన ఉజ్వల భవిష్యత్ ఉన్న ఉన్నత విద్యావంతురాలు కుమారి నూనావత్ అశ్విని ని ఆకేరు మింగేసింది.. ఆకేరు పక్కన కొంతదూరంలో ఉన్న పామాయిల్ తోటలో అశ్విని మృతదేహం కనిపించింది.. కారు ఆనవాళ్లు కూడా ఏటి ప్రవాహంలో కనిపిస్తున్నాయి., ఆ తరువాత సోమవారం ఉదయం తండ్రి మోతిలాల్ ఆచూకి లభించింది

గార్ల,సెప్టెంబర్ 02(ప్రజా జ్యోతి): ఖమ్మం జిల్లా, కారేపల్లి మండలం గంగారాం తండా వారి స్వగ్రామానికి వెళ్ళి యువ వ్యవసాయ శాస్త్రవేత్త గిరిజన ముద్దు బిడ్డా డా. అశ్విని నునావత్, తండ్రీ మోతీలాల్ నాయక్ పవిత్ర పార్థీవ దేహాలను నమస్కరించి పూల మాలలతో నివాళులు అర్పించిన గిరిజన లంబాడీల( బంజారాల) ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు "డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్" భగవంతుడు వారి పవిత్ర ఆత్మలకు శాంతి చేకూర్చాలని ప్రార్థించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.డాక్టర్ రాజ్ కుమార్ జాధవ్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి ఈలాంటి ప్రకృతి వైపరీత్యాలు / వరద బాధిత కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. మరణించిన ప్రతీ ఒక్కరికి 25 లక్షల ఎక్స్ గ్రేషియతో పాటు పేద గిరిజన కుటుంబాల 5 ఎకరాల పంట భూములు మరియు కుటుంబ సభ్యులకు ఉద్యోగం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆ గిరిజన కుటుంబాన్ని అన్నివిధాల ఆదుకోవాలని విన్నవించారు.రాష్ట్ర ప్రభుత్వం రాబోయే రోజుల్లో ఇలాంటి బాధాకరమైన సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే ఏజెన్సీ గిరిజన ప్రాంతాల అభివృద్ధి మీద చిత్తశుద్దితో "ప్రత్యేక ప్రణాళికలు" రూపొందించి, వాటిని చిత్తశుద్దితో అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు .ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ నాగేశ్వరరావు , సిపిఎం నాయకులు శ్రీనివాస్ గారు, అశోక్ నాయక్,లెనిన్,మాజీ సర్పంచ్ మోతీలాల్, గణేష్ నాయక్ పలు పార్టీల, కుల సంఘాల నాయకుల, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# టీజేయు ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడికి ఘన సన్మానం

హనుమకొండ,కమలాపూర్ సెప్టెంబర్ 02 ( ప్రజాజ్యోతి): ముదిరాజ్ ల జాతి ఐక్యత కు మౌటం కుమారస్వామీ చేసిన సేవలను గుర్తించి ముదిరాజ్ మహాసభ హన్మకొండ జిల్లా అధ్యక్షులుగా ఎం కే ను నియమిం చారని. తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ కమలాపూర్ మండల అధ్యక్షులు పెర్క రమాకాంత్ అన్నారు. టీజేయు ప్రెస్ క్లబ్ లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ గౌరవ అధ్యక్షులు డా,, మౌటం కుమారస్వామీ ముదిరాజ్ మహా సభ హన్మకొండ జిల్లా అధ్యక్షులు గా ఎన్నికైన సందర్భంగా టీజేయు సభ్యులు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా టీజేయు మండల అధ్యక్షులు పెర్క రమాకాంత్ మాట్లాడుతూ ముదిరాజుల జాతి సమస్యల పై ఎన్నో పోరాటాలు చేసిన వ్యక్తి కుమారస్వామీ అని ఆయన గతం లో ముదిరాజుల సమస్యల పరిష్కారం కోసం ఎన్నో ఉద్యమాలు చేసారని ఆయన సేవలను కొనియాడారు.తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ గౌరవ అధ్యక్షులు గా ఉండి ఇటు విలేకరుల సమస్యల పై అటు ముదిరాజుల సమస్యల పరిష్కారం చేసే వ్యక్తి డా,, మౌటం కుమారస్వామీ అని. ఆయన సేవలను గుర్తించి ముదిరాజ్ మహా సభ హన్మకొండ జిల్లా అధ్యక్షులు గా నియామకం అయినందుకు డా,, మౌటం కుమారస్వామీ కి ఘనంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ మండల అధ్యక్షులు పెర్క




రమాకాంత్ అన్నారు. ఈ సందర్భంగా డా,, మౌటం కుమారాస్వామీ మాట్లాడుతూ ముదిరాజు ల ఐక్యత కు జాతి సమస్యల పరిష్కారానికి పాటు పడుతానని అలాగే జిల్లా వ్యాప్తంగా ముదిరాజ్ మహా సభ నీ బలోపేతం చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ కమలాపూర్ మండల ప్రధాన కార్యదర్శి పెండెం రాజేంద్ర ప్రసాద్, ఉపాధ్యక్షులు ఎడ్ల నాగరాజు, గౌరవ సలహా దారులు వెంగళ విజయ్ , కొలె దామోదర్, సభ్యులు కిన్నెర వేణు, పుల్ల సందీప్,ఎర్రం రంజిత్, దాకూరి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రణాళిక

**- ఎంఎల్ హెచ్ పి, ఏఎన్ఎంలతో ఇంటింటా వివరాల సేకరణ**

**- జ్వర పీడితుల గుర్తింపు**

**- ఇంటి వద్దకే వెళ్లి వైద్య సేవలు**

డోర్నకల్ సెప్టెంబర్,2 (ప్రజా జ్యోతి):గత ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు సీజనల్ వ్యాధుల నియంత్రణకు డోర్నకల్ మెడికల్ ఆఫీసర్ సాద్విజ ఆదేశాల మేరకు పట్టణాలు, పల్లెలు తండాలు అనే తేడా లేకుండా ఇంటింటికీ వెళ్లి ఫీవర్ సర్వేను చురుకుగా నిర్వహిస్తున్నారు. సీజనల్ వ్యాధుల బారిన పడిన బాధితులకు వైద్య ఆరోగ్య సిబ్బంది అండగా నిలవ దంలో భాగంగా జ్వర సర్వేను చేస్తున్నారు. మలేరియా, డెంగీలతో పాటు సీజనల్ వ్యాధులను కట్టడి చేయడానికి ప్రయత్ని స్తున్నారు. మా రుమూల పల్లెలు, తండాలు, గూడెల్లోని ప్రజలు ప్రతి సంవత్సరం సీజనల్ వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారు. బాధితులకు



అవసరమైన వైద్య పరీక్షలు, ల్యాబ్ పరీక్షలు నిర్వహించడంతో పాటు మందులను సైతం పంపిణీ చేస్తున్నారు. క్షేత్ర స్థాయిలో వ్యాధుల నియంత్రణలో ఎంఎల్ హెచ్ పి లు ఏఎన్ఎంలు, సిబ్బంది పాత్ర కీలకంగా ఉండేలా అధికారులు జాగ్రత్తలు వహిస్తున్నారు. ప్రతి ఇంటికి వెళ్లి జ్వరం లక్షణాలు ఉన్న వారికి నిర్ధారణ పరీక్షలు చేయిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి సౌజన్య, ఏఎన్ఎం రజిత, సుభాని, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

# చాదర్ సమర్పించిన దాస్యం వినయ్ భాస్కర్...



హన్మకొండ, సెప్టెంబర్02(ప్రజా జ్యోతి):కాజీపేటలోని హజరత్ సయ్యద్ షా అఫ్జల్ బియాబానీ దర్గా ఉత్సవాల సందర్భంగా మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో చాదర్ ను సోమవారం సమర్పించారు. బాలసముద్రం బీఆర్ ఎస్ పార్టీ కార్యాలయం నుంచి కాజీపేటలోని దర్గా కు తీసుకోని వెళ్లారు. అనంతరం ప్రత్యేక ప్రార్థన చేశారు. వారి వెంట మైనారిటీ నాయకులు ఉన్నారు. అనంతరం బాలసముద్రం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో మీడియాతో మైనారిటీ రాష్ట్ర నాయకులు సోహెల్, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఇంతియ మాట్లాడుతూ కాంగ్రెస్ మైనారిటీలను మోసం చేసిందని విమర్శించారు. మైనార్టీలకు రాష్ట్ర మంత్రివర్గంలో చోటు లేదని అన్నారు. మైనార్టీల ఆర్థిక సాయమైన లోన్ల ఉసేత్తడం లేదని అన్నారు .మైనార్టీ గురుకులలను, మైనార్టీ విద్యను ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు.గత ప్రభుత్వం మాదిరిగా మైనారిటీ లోన్లు, కుట్టుమిషన్లను అందజేయాలని డిమాండ్ చేశారు.కేంద్రంలో ఉన్న బడే బాయి మోదీ, రాష్ట్రంలో ఉన్న చోటే బాయ్ రేవంత్ రెడ్డి ఇద్దరు మైనారిటీలకు ద్రోహం చేస్తున్నారని అన్నారు.మైనారిటీలకు బడ్జెట్లో 5వేల కోట్లు కేటాయించకుండా మైనారిటీ డిక్లరేషన్ను కాంగ్రెస్ తుంగలో తొక్కిందని అన్నారు. షాదీ ముబారక్ లోని లక్ష రూపాయలు, తులం బంగారం ఏమైందని ప్రశ్నించారు. మైనార్టీ కార్పొరేషన్ ద్వారా వెంటనే నిధులనువిడుదల చేసి, రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వానా మసూద్, మాజీ డిప్యూటీ మేయర్ సిరాజుద్దీన్, జిల్లా అధ్యక్షులు నయీముద్దీన్, నాయకులు ఖుద్దూస్, షఫీ, మహమూద్, ఖలీల్, సోనీ, అఫ్జల్, ఇస్మాయిల్, యాకూబ్, తదితరులు పాల్గొన్నారు.

# కటిక చీకట్లో కాలనీవాసులు



## కనికరం చూపని కార్యదర్శి వెంకటేశ్వర్లు

## పలుమార్లు అభ్యర్థించిన వీధిదీపాలు వేయించని కార్యదర్శి

నర్సింహుల పేట సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి): నరసింహుల పేట మండల కేంద్రంలోని వీధిలైట్లకు మోక్షం ఎన్నడో. అని ప్రజలు వాపోతున్నారు గత మూడు నాలుగు రోజులుగా కురుస్తున్న వానలకు వరదలు వస్తున్నాయి వర్షాకాలం అయినందున ఎన్నో ఇబ్బందులు పెడుతున్నారు. వీధిలైట్లు నిర్మించమని పలుమార్లు పంచాయతీ కార్యదర్శికి విన్నవించిన పట్టించుకోకుండా ఉండడం దానికి తోడు ఉన్న తాధికారుల నిర్లక్ష్యం ఇందుకు నిదర్శనం గా కనిపిస్తుంది సీజనల్ వ్యా ధులు ప్రజలుతున్న వేళ పాములు, తేళ్ళు సంచారం అదికంగా ఉండే కాలంలో కేవలం వీధిదీపాలను కూడా నిర్మించాలేని అటువంటి పాలన పై దృష్టి పెట్టి ఉన్నతాధికారులు స్పెషల్ ఆఫీసర్లు చొరవ చూపి మా కాలనీలో వీధిలైట్లు నిర్మించాలని ప్రజలు విన్నవిం చు కుంటున్నారు.

# శ్రీ మహాదేవ స్వామి ఆలయంలో పరమశివుడికి ప్రత్యేక పూజలు. అన్నదానం



రఘునాథపల్లి, సెప్టెంబర్ 2 (ప్రజాజ్యోతి) : రఘునాథపల్లి మండల కేంద్రంలో గల శ్రీ మహాదేవ స్వామి దేవాలయ ప్రాంగణంలో సోమవారం పరమశివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు దీంతో ఆలయంలో పండుగ వాతావరణం నెలకొంది అమావాస్య పంామ శివుడికి పవిత్రమైన రోజు సోమవారం రావడంతో ఆలయ కమిటీ చైర్మన్ కూరెళ్ల పెద్ద ఉపేందర్ గుప్తా రేణుక దంపతుల నేపథ్యంలో మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు.. ఈ సందర్భంగా ఆలయ పూజారి పిండి పోలు శ్రీనివాస్ శర్మ హెూమం అన్న పూజ ప్రత్యేక పూజలు నిర్వహించారు.. పరమేశ్వరి దీవెనలతో ప్రజలందరూ సుఖ కాంతులతో ఉండాలని దేవుని ప్రార్థించినట్లు పూజారి తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్, చింతకింది కృష్ణమూర్తి నేత కూరెళ్ల వేద కుమార్ గుప్తా దంపతులతో పాటు కొన్నే రమ, ఆకుల జ్యోతి.ఇంజ పూరి రమ,బచ్చు చిరంజీవి గుప్తా, లింగయ్య గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుని చికిత్సకోసం ఆర్థిక సాయం.



హనుమకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02 (ప్రజా జ్యోతి). మిత్రుడు అనారోగ్యానికి గురి కాగా ఆర్థికసాయం అందించి ఉదారతను చాటుకున్న ఘటన దామెర మండల కేంద్రంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కదం రవి గత కొంత కాలంగా బ్రెన్ స్ట్రోక్ మరియు గుండె జబ్బులతో బాధపడుతున్నాడు. కాగా తనతోపాటు ఎస్ ఎస్ ఎస్ లో సేవకార్యక్రమాలు చేసిన స్నేహితురాలు ప్రియాప్రసన్న కుమార్ విషయం తెలుసుకొని హైదరాబాద్ నుండి దామెరకు వచ్చి రవి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం 20,000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రవి కుటుంబానికి అండగా వుంటామని భరోసా కల్పించారు.

## మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన టి పి సి సి ఓ బి సి కోఆర్డినేటర్ తౌటం రవీందర్



హనుమకొండ, కమలాపూర్ సెప్టెంబర్ 02( ప్రజా జ్యోతి): ఈరోజు మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 15వ వర్ధంతిసందర్భంగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ అయినటువంటి ఒడితల ప్రణవ్ బాబు గారి ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన టిపిసిసి ఓ బి సి కోఆర్డినేటర్ తౌటం రవీందర్ మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. తౌటం రవీందర్ మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ హయాంలో ఎంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని. వారు చేసిన సేవలు ఎనలేనివని,వారు ప్రారంభించిన అటు రైతులకు ఇటు సామాన్య ప్రజలకు అవసరమయ్యే పథకాలను ప్రారంభించి ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

## వైద్య సమస్యల పై డిఎంహెచ్ఓ కు మెమోరాండం



దేవరుప్పుల సెప్టెంబర్ 2, (ప్రజా జ్యోతి) :-కార్మిక సంఘం జనగామ జిల్లా ప్రధా న కార్యదర్శి సింగారపు రమేష్ డిఎం హెచ్ఓ రవీందర్ ను సోమవారం మర్యా దపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలోని వైద్య సమస్యల పైన మెమొ రాండం ఇచ్చారు. వారు మాట్లాడుతూ.. జిల్లాలో ప్రభలుతున్న విష జ్వరాల పై తక్షణమే హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని అన్నారు. అలాగే జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ పరీక్షలు నిర్వహించాలన కోరారు. టెస్ట్ రిపోర్టులో ఇవ్వడంలో జాబ్ ఏం జరుగు తుందని, వెంటనే ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అన్ని గ్రామాల్లో దోమ తెరలు ప్రతి కుటుంబానికి పంపిణీ చేయాలి అన్నారు. కార్యక్రమంలో పోత్కనూరి ఉపేందర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బోడిగే మమత, జిల్లా కూలి సంఘం కన్వీనర్ తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి లో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు.




భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, ఆగస్టు 2.:భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని హెచ్ఎం ఆర్డిఎస్ పాఠశాలలో జనసేన పార్టీ అధినేత కొనిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి వరంగల్ జిల్లా జనసేన యువజన ఉపాధ్యక్షులు సిద్ధం రవి హాజరై కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ కోసం జనసేన నాయకులు ఎంతటి త్యాగానికైనా సిద్ధంగా ఉంటామని తెలియజేశారు. అనంతరం హెచ్ఎంఆర్డీఎస్ లోని వికలాంగులైన విద్యార్థులకు అన్న దాన కార్యక్రమం తో పాటు బ్యాగులను పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన జన సైనికులకు సిద్ధం రవి ధన్యవాదాలు తెలిపారు.

# పలు వ్యాపార దుకాణాలు వరద నీటిమయం

### లక్షల్లో ఆస్తి నష్టం




కేసముద్రం, సెప్టెంబర్ 02( ప్రజా జ్యోతి): కేసముద్రం మండలంలో ఎడతెరిపిలేని వర్షాల కారణంగా వరద ఉధృతి భారీగా పెరిగి వరద ప్రవాహం పలు కాలనీలతో పాటు వాణిజ్య సముదాయాలను వరద నీటిలో ముంచెత్తాయి, నీటిలో అపోలో మెడికల్ షాప్ మరియు అదే లైన్ లో ఉన్న పలు సెల్ వరల్డ్ షాపులు ఫ్యాన్సీ జనరల్ స్టోర్స్ నీట ములగడంతో భారీగా ఆస్తి నష్టం జరిగిందని షాప్ యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మెడికల్ షాప్ లో సుమారు రెండు లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని తెలిపారు. సెల్ వరల్డ్ షాపులలో కూడా లక్షల్లో మొబైల్ ఫోన్లు ఎలక్ట్రానిక్ పరికరాలు పూర్తిగా నీట మునగడంతో అవి పనికిరాని వస్తువులుగా బయటపడేయడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఫ్యాన్సీ జనరల్ స్టోర్స్ లో ఇదే తరహాలో భారీగా ఆస్తి నష్టం వాటిల్లందని చాలా వస్తువులు మీ తమ్మునికి అమ్మకానికి పనికిరాకుండా పోయాయని షాపు యజమానులు బోరున విలపిస్తున్నారు. ఇలాంటి పెను విపత్తులు ఎన్నడూ జరగలేదని మరలా ఇలాంటి వరద తాకిడికి గురికాకుండా అధికారులు నాళాలను పర్యవేక్షించి వరద తాకిడికి పలు దుకాణాలు గురికాకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం పైనే ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.




# గంగారం మండలం లో మంత్రి డాక్టర్ సీతక్క పర్యటన



గంగారం సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి): మహబూబాబాద్ జిల్లా గంగారం మండలంలోనిలో రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ సీతక్క పర్యటించారు తెలంగాణ రాష్ట్రమంతా నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గంగారం గ్రామానికి చెందిన చుంచ శివ కుమార్ నర్సంపేట నుండి గంగారం కు వస్తున్న క్రమంలో కొత్తగూడ దగ్గర గాదేవగులు కొట్టుకు పోగా స్థానిక పోలీసులు, రెవెన్యూ అధికారులు కాపాడారు. ఇతన్ని మంత్రి పరామర్శించిన అనంతరం గంగారం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో కూలిపోయిన ప్రహరీ గోడను పరిశీలించి వెంటనే మరమ్మత్తులు చేయాలని సంబధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పాఠశాల విద్యార్థినులతో మాట్లాడుతూ మీరంతా మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు అనంతరం భోజనశాలను పరిశీలించారు పిల్లల సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్ల నారాయణరెడ్డి జాడి వెంకటేశ్వర్లు మాజీ ఎంపీటీసీ ముడిగే వీరభద్ర పోతయ్య మాజీ జెడ్పిటిసి ఈసం రమ సర్పంచులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సామాజికఆరోగ్యకేంద్రాన్ని తనిఖీనిర్వహించినకలెక్టర్



### డ్యూటికి రాని వైద్యులను సస్పెండ్ చేయాలని ఆదేశాలు జారి

పాలకుర్తి సెప్టెంబర్ 02( ప్రజా జ్యోతి): మండలం కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ పాషా షేక్ ఆకస్మిక తనిఖీ నిర్వహించి రిజిస్టర్ పరిశీలించారు.డ్యూటీలో లేని వైద్యులను, సిబ్బందిని తక్షణమే సస్పెండ్ చేయాలని డిఎంహెచ్ఓ రవీందర్ కు ఆదేశాలు జారీ చేసినారు. హాస్పిటల్ ని రోగుల బాగోగులు సమస్యలను అడిగి తెలుసుకున్నరు.అనంతరం కస్తూరిబా గాంధీ, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలు తనిఖీ నిర్వహించారు. విద్యార్థులకు ప్రభుత్వం అందించే పుష్టిక ఆహారం, భోజనాలు సమయం ప్రకారం అందించాలని తెలిపారు. వర్షాకాల సీజన్ లో సీజనల్ వ్యాధులు రాకుండా పరిసరాలు పరిశుభ్రతలు పాటించాలని తెలిపారు. పిల్లలకు ఎలాంటి సమస్యలు ఏర్పడిన నిర్వాహక్కులే బాధ్యులవుతారని వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం భోజన సమయంలో విద్యార్థులతో కలెక్టర్ భోజనం చేసినారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రాములు, ఆర్ ఐ రాకేష్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే ట్రాక్ పనులను పరిశీలించిన జీఎం అరుణ్ కుమార్ జైన్



కేసముద్రం, సెప్టెంబర్ 02(ప్రజాజ్యోతి):మండలంలో శనివారం సాయంత్రం నుండి ఆదివారం ఉదయం వరకు ఎడతెరిపి లేకుండా కురిసిన కుండ పోత వర్షంతో ప్రవాహ ఉధృతికి కేసముద్రం రైల్వే స్టేషన్ , ఇంటికన్నే రైల్వే స్టేషన్ల మధ్య పెద్ద మోరి వద్ధ, తాళ్లపూసపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో రైల్వే ట్రాక్ కింద ఉన్న కంకర, మట్టి కొట్టుకపోయి అప్ అండ్ డౌన్ రైలు పట్టాలు గాలిలో తెలియాడయి. దీంతో వెంటనే స్పందించిన రైల్వే అధికారులు ఆదివారం సాయంత్రం నుండే ట్రాక్ పునరుద్ధరణ పనులు చేపట్టారు. ఈనేపథ్యంలో సంఘటన స్థలం వద్ద ముమ్మరంగా జరుగుతున్న ట్రాక్ పునరుద్ధరణ పనులను దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ సోమవారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీలైనంత త్వరగా రైల్వే ట్రాక్ ను పునరుద్ధరించి, రైళ్లు యధావిధిగా నడిచేందుకు చర్యలు తీసుకోవాలని రైల్వే అధికారులను ఆదేశించారు.

# పేద ప్రజల కోసం అహర్నిశలు కృషి చేసిన డాక్టర్ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి




### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ

పాలకుర్తి సెప్టెంబర్ 02( ప్రజా జ్యోతి ): పేద ప్రజల కోసం అహర్నిశలు కృషిచేసిన మహానేత, ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అన్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డిల ఆదేశాల సారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15 వ వర్ధంతి ని సోమవారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి ఆధ్వర్యంలో వైయస్సార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాపాక సత్యనారాయణ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో పేద ప్రజల ఆర్థికంగా అభివృద్ధి కోసం పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించరని తెలిపారు. రైతులకు ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ చేసిన ఘనత వైయస్సార్ కు దక్కిందన్నారు. వైయస్సార్ స్ఫూర్తితో తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ రాష్ట్ర నాయకులు గుగ్గిళ్ళ ఆదినారాయణ, ఆలయ మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, మాజీ ఉపసర్పంచ్ మారం శ్రీనివాస్, మోకు దెబ్బ రాష్ట్ర కన్వీనర్, వి ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మొలుగూరి యాకయ్య గౌడ్, మాజీ ఎంపీపీ కారుబోతుల శ్రీనివాస్ గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గాదెపాక భాస్కర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నలమాస రమేష్ గౌడ్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి సలీం, ఎండి నజీర్, మండల నాయకులు సలేంద్ర సంపత్, ఐలేష్, వెంకన్న, ప్రశాంత్, యాక సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎంజిఎం ఆసుపత్రిని సందర్శించిన ముఖ్యమంత్రి ప్రత్యేక వ్యక్తిగత కార్యదర్శి అజిత్ రెడ్డి





వరంగల్ సిటీ, సెప్టెంబర్ 02 (ప్రజా జ్యోతి) :తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక వ్యక్తిగత కార్యదర్శి అజిత్ రెడ్డి సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి వరంగల్ లోని ప్రభుత్వ మహాత్మా గాంధీ మెమోరియల్ ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఔట్ పేషెంట్, ఇన్ పేషంట్, తదితర విభాగాలను పరిశీలించిన అనంతరం ఆయన వంట గదిని పరిశీలించి, ప్రతిరోజు ఎంతమందికి భోజనం తయారీ, రోగు లకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసే ఆహారం గురించి డైటీషియన్ అడిగి తెలుసుకున్నారు. ఎంజిఎం ఆసుపత్రిలో అందిస్తున్న వైద్యం, నిర్వహిస్తున్న శస్త్ర చికిత్సల గురించి సీఎం స్పెషల్ పర్సనల్ సెక్రెటరీ అడగగా, జనరల్, ఈఎన్టీ , ప్లాస్టిక్ సర్జరీలు, పాలిగ్రామ్, నీ, హిప్ రీప్లేస్మెంట్, యాంజియోగ్రామ్, పిటిసి, యూరాలజీ, కిడ్నీ కు సంబంధించిన క్షేత్ర చికిత్సలు చేయడం జరుగుతున్నదని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మురళి వివరించారు. ఆసుపత్రిలో రాత్రివేళ నైట్ డ్యూటీ చేసే మహిళా డాక్టర్లకు కల్పించిన వసతి గదులను ఆయన పరిశీలించి, వారి రక్షణ కొరకు మహిళా సెక్యూరిటీ గార్డులతో పాటు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఇటీవలే ఆసుపత్రికి ఇరువైపులా మొత్తం సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, మరిన్ని కెమెరాలు ఏర్పాటు చేస్తామని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. శిథిలావస్థలో ఉన్న స్కూల్ ఆఫ్ నర్సింగ్ భవనాన్ని అజిత్ రెడ్డి పరిశీలించి నర్సింగ్ విద్యార్థులకు కల్పించిన వసతి గురించి కలెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. నర్సింగ్ విద్యార్థులకు నగరంలోని గృహ నిర్మాణ శాఖ వారి రాంకి అపార్ట్మెంట్స్ లో వసతి కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.ఓలు మురళి, శ్రీనివాస్, స్థానిక తహసిల్దార్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాణా ప్రతాప్ రెడ్డి



నర్సంపేట/ప్రజాజ్యోతి:నర్సంపేట మున్సిపాలిటీ రెండో వార్డ్ కమలాపుర గ్రామానికి చెందిన మల్లూరి రాజాలు దశదిన కర్మలకు హాజరైన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సానిక కౌన్సిలర్ జు।రు యాదవ్ హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 2500 రూపాయలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు భాసాని పద్మ పైసా ప్రశాంత్ శైలేంద్ర రాజు జు।రు అనిల్ పోసాని రాకేష్ జు।రు రాజేష్ పోసాని మనోజ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## మట్టి గణపతులను పూజిద్దాం



- పర్యావరణాన్ని రక్షించుకుందాం
- తయారీ యాజమాన్యాన్ని అభినందించిన ఎమ్మెల్యే నాయిని

హనుమకొండ, సెప్టెంబర్02(ప్రజా జ్యోతి):మట్టిగణపతులను తయారు చేసి, పూజించాలని జి ఎస్ కే ఆర్ట్స్ అండ్ గ్రాఫ్ట్స్ వారిని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అభినందించారు. హనుమకొండ అంబేద్కర్ సెంటర్ ఎల్బిసి భవనం పక్కన ఏర్పాటు చేసిన మట్టి గణనాధుల విక్రయ కేంద్రాన్నికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. 10ఏళ్లుగా గ్రామీణ మహిళలకు ఉపాధి కల్పన అందిస్తూ మట్టి గణనాథులను తయారుచేసి పర్యావరణ రక్షించడంలో ముందుకు వచ్చిన ముల్కనూర్ గ్రామస్తులు గొట్టె శివను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. నవరాత్రి ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజించాలని తద్వారా పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కోరారు.మట్టి గణనాధునికి కొబ్బరికాయ కొట్టి పూజ చేశారు.

## విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి...

### పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.

### మండల స్పెషల్ ఆఫీసర్ రాజేందర్.

ఆత్మకూర్ , సెప్టెంబర్ 02, ప్రజా జ్యోతి.:ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు నీటినిలువాలు లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా చూసుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ రాజేందర్ అన్నారు. సోమవారం ఆత్మకూరు మండలం తిరుమలగిరి గ్రామంలోని కస్తూర్బా గురుకుల పాఠశాలలో మండల స్పెషల్ ఆఫీసర్ రాజేందర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ స్పందన ఆకస్మిక తనిఖీలు చేసి విద్యార్థులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఆరోగ్య సమస్యలు ఎవరికి వచ్చినా కూడా వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రావాలని కనీస సమాచారం అందించిన కూడా వైద్య సేవలు అందిస్తామని డాక్టర్ స్పందన విద్యార్థులకు తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల ఎవరు అధైర్యపడవద్దని వైరల్ ఫీవర్ వల్ల కీళ్ల నొప్పులు వస్తాయన్నారు. మందులు వాడటం వల్ల సంపూర్ణ ఆరోగ్యవంతులు కావచ్చు అని సూచించారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వాసవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# భారీగా వర్షం... భారీ నష్టం

**గణేష్ నర్సరీ భారీగా వరద ప్రభావం..**

**బిసుమారు రూ.50 లక్షల ఆస్తి నష్టం..**

**కన్నీరు మున్నీరుగా వెలపిస్తున్న నర్సరీ యజమాని**



డోర్నకల్ సెప్టెంబర్ 02 (ప్రజా జ్యోతి): మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలంలో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షం కారణంగా మండల కేంద్రంలోని ములకలపల్లి గణేష్ నర్సరీ ప్రకృతి కన్నెర్ర చేసి బీభత్సమైన వర్షం కురవడం వలన నర్సరీ మొత్తం పూర్తిగా ధ్వంసం అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మా నర్సర్ ని నమ్మి రైతులు మాకు మిర్చి నారు పోషించమని ఇస్తే ప్రకృతి విలయతాండం చేసింది అని గుండెలు రోధించేలా ఎక్కి ఎక్కి ఏడ్చారు నోటి కాడికి వచ్చిన అన్నం కాళ్ళ తన్నుకొని వెళ్లే లాగా రాత్రికి రాత్రే 50 లక్షల ఆస్తి నష్టం జరిగిందని తీవ్ర విషాదం నెలకొల్పిందని తెలిపారు తక్షణమే ప్రభుత్వం గణేష్ నర్సరీ ఆదుకోవాలని ప్రకాష్ కోరారు

# కాజిపేట్ ఉర్సు వేడుకల్లో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



హన్మకొండ, సెప్టెంబర్02(ప్రజా జ్యోతి): హనుమకొండ 48వ డివిజన్ పరిధిలోని హాజ్రాత్ సయ్యద్ షా ఆఫ్జాల్ బియబాని దర్గా, ఉర్సు ఉత్సవాలా సందర్బంగా తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు పీఠాధిపతి ఖుస్రూ పాషా స్వాగతం పలికి అతిథుల చేత ఫాతియా చేపించారు. ఈ కార్యక్రమంలో ఈ వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, కూడా చైర్మన్ వెంకట్రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఇవి. శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ముక్క వెంకట్రాజ్యం కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు...



హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 02, ప్రజా జ్యోతి.:పరకాల పట్టణానికి చెందిన ముక్క వెంకట్రాజ్యం గత కొద్ది సంవత్స రాలుగా పరకాల పట్టణంలో ఆడిటర్ నిప్పని సత్యనారాయణ కార్యాలయంలో అకౌంటెంట్ గా విధి నిర్వహణ నిర్వహిస్తూ పరకాల వ్యాపార సంస్థలకి షాపుల యజమానులకు సుపరిచితుడైన ముక్క వెంకట్రాజ్యం కొద్ది రోజులుగా అనారోగ్యనికి గురై చికిత్స పొందుతూ సోమవారం రోజున పరమపదించగా పరకాల బిఆర్ఎస్ నాయకులు నిప్పని సత్యనారాయణ, కుంకుమేశ్వర స్వామి ఆలయ మాజీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు.

# ప్రజా సేవే నా ధ్యేయం గ్రామ ప్రజలే నా బంధువులు

**జల దిగ్బంధంలో ములకలపల్లి**

**నీట మునిగిన కాలనీలు**

**ప్రతి ఇంటికి బియ్యం పంపిణీ రాంప్రసాద్**









డోర్నకల్ సెప్టెంబర్ 2 ప్రజా జ్యోతి: గత ఐదు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వానల కారణంగా మహబూబాబాద్ జిల్లాలో అత్యధిక వర్షాపాతం నమోదైంది. అందులో భాగంగా ములకలపల్లి గ్రామంలో ఖమ్మం మహబూబాబాద్ ప్రధాన రహదారి రోడ్డు కొట్టుకుపోయి.. రాకపోకలు స్తంభించిపోయాయి. చుట్టు పక్కలు ఉన్న గ్రామల చెరువులు, కుంటల వరద నుంచి వాగు ఉప్పొంగింది.. దీంతో వాగుపై ఉన్న బ్రిడ్జ్ ధ్వంసమైంది. ఆకేరు విలయతాండవం చేసి గ్రామం మొత్తం జలదిగ్బంధం చేసి 70 కుటుంబాలు నిరాశ్రయులయ్యారు. వరి, పత్తి, మిరప ధ్వంశమై రైతులు బోరు బోరున విలపిస్తూ తక్షణమే ప్రభుత్వం ప్రతి ఒక్క రైతుని ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం మాజీ సర్పంచ్ జువాజీ రాంప్రసాద్ భోజన సదుపాయం ఏర్పాటు చేసి, ప్రతి ఇంటికి ఐదు కేజీల బియ్యం పంపిణీ చేశారు.అధికారులు సహాయం చేయడం చేపడుతున్నారు భారీ వాహనాలను పోలీసులు దారి మరలింపు తాత్కాలిక మరమ్మత్తులు చేస్తున్నారు.

# దేవరుప్పులలో మాజి ముఖ్య మంత్రి వర్ధంతి కార్యక్రమం




దేవరుప్పుల సెప్టెంబర్ 02 (ప్రజాజ్యోతి):-దేశంలోని అనేక రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకంగా సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన దివంగత ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల గుండె చప్పుడని దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు అన్నారు. సోమవారం వైఎస్సార్ 15వ వర్ధంతిని సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో కాంగ్రెస్ మండల పార్టీ కార్యాలయ ఆవరణలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు వైఎస్సార్ దేశ ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేశాడని అన్నారు. ఆరోగ్యశ్రీ, 108, ఫీజురీయింబర్స్‌మెంట్, రైతులకు ఏకకాలంలో రుణమాఫీ, ఉచిత కరెంట్, ఒక్క రూపాయికే కిలో బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, పేదలకు భూపంపిణీ, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, సాగునీటి ప్రాజెక్టులు, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో పాటు ఐటీ రంగాన్ని తీసుకొచ్చి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాడని, ఇలా అనేక సంక్షేమ పథకాలకు ప్రాణం పోసిన మహనీయుడు తెలుగు రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ప్రజా నాయకుడు డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. వారి సేవలను మరువలేమన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు తోటకూరి పాండుకృష్ణ, కాసారపు ధర్మారెడ్డి ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు ఇనుముల నాగరాజు, కాడబోయిన గణేష్, భూక్య సజ్జన్ నాయక్, యం.డి గులాం రసూల్, రెడ్డిరాజుల రమేష్, బోనగిరి యాకస్వామి, ఓడపెల్లి రవీందర్, దావెర అనిల్ కుమార్, భాగాల మాలతి రెడ్డి, రాంచంద్రు నాయక్, పులిగిల్ల వెంకన్న, తోటకూరి వెంకన్న, లోడంగి అశోక్, గుగులోతు రాజేందర్, పారుపల్లి శ్రీను, నీలారపు వెంకన్న, కడారి అంజయ్య విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు కొంగరి ఉమేష్, ఆకుల వెంకన్న, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్లు మాసంపల్లి సాత్విక్, ప్రదీప్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు వైయస్సార్.

**బొచ్చు భాస్కర్.**



హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 02, ప్రజా జ్యోతి. :పరకాల పట్టణ కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తా రాజధాని హెూటల్ ఎదురుగా దివంగత ముఖ్య మంత్రి, మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా పరకాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొచ్చు భాస్కర్ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన పలువురు నాయకులు వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా బొచ్చు భాస్కర్ మాట్లాడుతూ:ప్రజల కోసమే బతికి,ప్రగతి కోసమే జీవించిన నాయకుడుచరిత్ర మర్చిపోలేని పేరుజనం గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన పేరుడాక్టర్‌జివైయస్సార్ జనం మెచ్చిన నాయకుడు, ఓటమి ఎరుగని ధీరుడు, ఎన్నో ప్రాజెక్టులను నిర్మించిన అపరభగీరథుడు, వైయస్ రాజశేఖర్ రెడ్డి అంటే పేద ప్రజల గుండెచప్పుడు సంక్షేమ అభివృద్ధికి చిరునామా అని ఆయన లేని లోటు ఎన్నటికీ తీర్చలేనిది భౌతికంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి మన మధ్య లేకపోయినా ప్రజల గుండెల్లో చిరకాలం జీవించే ఉన్నారని బొచ్చు భాస్కర్ గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాదారం సొసైటీ మాజీ చైర్మన్ సీనియర్ నాయకులు పూజారి సాంబయ్య గౌడ్ , పరకాల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ ఒంటేరు రామ్మూర్తి, పరకాల మాజీ సర్పంచ్ రూప చందర్, కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, సోషల్ మీడియా ఇన్చార్జి రెండవ వార్డ్ బొచ్చుజెమిని, మహిళ కమిటీ మండల అధ్యక్షురాలు పసుల విజయ, మాజీ వార్డ్ మెంబర్ లక్కం వసంత, కాంగ్రెస్ నాయకులు చిన్నాల గోనాథ్, చందుపట్ల రాఘవరెడ్డి, డాక్టర్.మడికొండ శ్రీను, మెరుగు శ్రీశైలం, జాఫర్ రిజ్వి, బుర్ర రాజమౌళి గౌడ్, మడికొండ సంపత్, గొట్టే రమేష్, బొచ్చు రవికుమార్, పసుల భద్రయ్య, జిల్లెల్ల కోమల, దామ రజిని, నెట్టే బాలరాజ్, దూలం వేణు, ఎండి ఆలీ, సిలివేరు రాఘవ, బొచ్చు రమేష్, జూపాక కిషన్,మరుపట్ల సమ్మయ్య, చుక్క శాంతి కుమార్, ఏకు పాణి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమరవీరుల సంస్మరణ దినోత్సవం..

### స్వాతంత్ర సమరయోధుల వారసుల సంఘం.

హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 02, ప్రజా జ్యోతి.పరకాల అమరవీరుల త్యాగాలు, బలిదానాలు మరువలేనివి.నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా భూమికోసం, భుక్తి కోసం, బానిస బంధాల విముక్తి కోసం సాగిన పోరాటంలో అసువులు బాసిన త్యాగదనులు, అమరవీరులు చిరస్మరణీయులు. వారి ఆశయ సాధనకు అందరం వారసులమేనని స్వాతంత్ర సమరయోధుల వారసుల సంఘం పక్షాన రేపాల నరసింహ రాములు, వయోవృద్ధుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు భుషి ప్రభాకర్ రెడ్డి అన్నారు. 1947 సెప్టెంబర్ రెండున పరకాలలో జరిగిన త్రివర్ణ పతాక ఆవిష్కరణ ఊరేగింపు కార్యక్రమంలో తాలూకాలోని పలు గ్రామాలకు చెందిన 4000 మంది దేశభక్తులు పాల్గొనగా, 20 మంది స్వాతంత్ర సమరయోధులు తమ ప్రాణాలను పణంగా పెట్టి నిజాం పోలీసుల తుపాకీ తూటాలకు బలియై రక్తతర్పణం చేసి అమరులయ్యారని, అట్టి అమరవీరుల త్యాగాలు, బలిదానాలు వృధా పోకుండా భావితరాలకు చిరస్మరణీయంగా నిలిచి ఉంటాయన్నారు. పరకాల అమరవీరుల సంస్మరణ దినమును పురస్కరించుకొని స్వాతంత్ర సమరయోధుల వారసుల సంఘం, వయోవృద్ధుల సంక్షేమ సంఘం, అమరజీవి కట్టంగూరి నరసింహారెడ్డి సేవా సంఘాల ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2 సోమవారం అమరవీరుల స్మారక భవనం ఆవరణ లోని అమరవీరుల స్మారక శిలాఫలకానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం రేపాల నరసింహారాములు అధ్యక్షతన జరిగిన సమావేశంలో అమరవీరుల జ్ఞాపకాలను నెమరు వేసుకొని రెండు



నిమిషాలు మౌనం పాటించి , అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్వాతంత్ర సమరయోధుల వారసుర సంఘం పక్షాన రేపాల నరసింహా రాములు, వయావృద్ధుల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు బూసి ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోడపాక సమ్మయ్య, కోశాధికారి ఎడ్ల సుధాకర్, ఏరుకొండ రామదాసు, జంగేటి సారంగపాణి, బి సారయ్య ,రేగూరి రాఘవరెడ్డి, పోరండ్ల కైలాసం ,కట్టంగూరు నరసింహ రెడ్డి సేవా సంఘం ప్రధాన కార్యదర్శి ముదురుకోళ్ల సంపత్, శివ, అలీ మున్నీసా, సాంబక్క, లక్ష్మి ,దాసరి మల్లికాంబ, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కాళోజీ కళాక్షేత్రం పనులను త్వరితగతిన పూర్తి చేయండి..



### ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి..

హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 02, ప్రజా జ్యోతి.:ఈ నెల 9 వ తేదీన కాళోజీ కళాక్షేత్రం ప్రారంభోత్సవం నాటికి అన్ని పనులను పూర్తి చేసి సిద్ధంగా ఉండేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ బాలసముద్రంలో నిర్మిస్తున్న కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనులను మేయర్ గుండు సుధారాణి, కూడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద,



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కాళోజీ కళా క్షేత్రంలోని వివిధ విభాగాలను సందర్శించి వాటి గురించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి మాట్లాడుతూ కళాక్షేత్రంలోని ఏవైనా అదనపు పనులు ఉంటే నాలుగు రోజుల్లోగా పూర్తి చేయాలన్నారు. సెప్టెంబర్ 9 వ తేదీ నాటికి ప్రారంభోత్సవానికి అంతా సిద్ధం చేయాలని సంబంధిత శాఖల అధికారులకు, నిర్మాణ సంస్థ ప్రతినిధులకు సూచించారు. వీరి వెంట పిఓ అజిత్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

## తల్లిదండ్రులు మందలించారని రైలు కిందపడి యువకుడి మృతి

మొగుళ్లపల్లి సెప్టెంబర్ 02 ప్రజాజ్యోతి న్యూస్ :తల్లిదండ్రులు మందలించారని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన కొడారి శ్రీకాంత్ (25) అనే యువకుడు రైలు కింద పడి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మొగుళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన కొడారి రాజమ్మ -కొంరయ్య దంపతులకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడి సంతానం కలదు. ఇద్దరి కుమార్తెలకు వివాహం జరిగింది. కాగా కొడారి శ్రీకాంత్ ఉన్నత



చదువులు చదివి..తండ్రికి వ్యవసాయంలో ఆసరాగా ఉంటున్నాడు. ఈ క్రమంలో తన అవసరాల కోసం ఇంట్లో నుంచి రూ.77 వేలు తీసుకున్నాడు. ఆదివారం తల్లిదండ్రులు ఇద్దరు మృతుడు శ్రీకాంత్ ను మందలించారు. మనస్థాపానికి గురైన కొడారి శ్రీకాంత్ సోమవారం ఉదయం జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ వద్ద రైలు కిందపడి మృతి చెందాడు. మృతుడి తండ్రి కొడారి కొంరయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మంచిర్యాల రైల్వే జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ కెసారపు సంపత్ తెలిపారు.

## నార్లాపూర్ ముంపు ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి.





హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 02, ప్రజా జ్యోతి.:భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు ఇబ్బందులకు కాకుండా ముంపు ప్రాంతాలలో ప్రత్యేక దృష్టి పెట్టీ ప్రజలకు అండగా నిలవాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం నడకూడ మండలం నార్లాపూర్ గ్రామంలోని వాగు పరిసర ముంపు ప్రాంతాలను పరకాల ఎమ్మెల్యే సందర్శించారు. భారీ వర్షాలకు ఏ స్థాయిలో నీరు ప్రవహించింది గ్రామం ముంపు పోయిన తీరును అడిగి తెలుసుకున్నారు.వచ్చే మరో రెండు రోజులు భారీ వర్షాలు ఉన్నందున ప్రజలు ఇబ్బంది గురి కాకుండా అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి పర్యవేక్షించాలని ఎమ్మెల్యే సూచించారు.

## ఘనంగా వైఎస్ వర్ధంతి వేడుకలు...



భీమదేవరపల్లి సెప్టెంబర్ 2, ప్రజా జ్యోతి. : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను కొత్తకొండ వీరభద్ర స్వామి దేవాలయం వద్ద, ముల్కనూర్ అంబేద్కర్ కూడలిలో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలలో మండల కాంగ్రెస్ నాయకులతోపాటు వెలిజాల జగపతిరావు, కర్ణ కంటి మంజులారెడ్డి, పాల్గొని మాట్లాడుతూ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన, రైతు రుణమాఫీ పితామహుడిగా, ఉచిత విద్యుత్కు నాంది పలికిన, పేదల ఆరోగ్యాన్ని , ఉచిత విద్య ఫీజు రియంబర్స్మెంట్, ఇందిరమ్మ ఇళ్లకు తదితర సంక్షేమ పథకాలకు నాంది పలికిన తెలుగు ప్రజల అభిమాన నాయకుడు ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు కీర్తిశేషులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పిడిశెట్టి కనకయ్య, కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, అశోక్ ముఖర్జీ, చాడ సత్య నారాయణ రెడ్డి, ఓద్దుల సంపత్ , రా జేశ్వరరావు, చంద్రశేఖర్ గుప్తా, మాడుగుల సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మున్నేరు, బుడమేరు ఉగ్రరూపం

తెలంగాణలో వర్ష బీభత్సం: ఉప్పొంగిన మున్నేరు, రైళ్లు రద్దు

**విజయవాడ/హైదరాబాద్**

తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు జనజీవనానికి ఆటంకంగా మారాయి. అటు ఆంధ్రప్రదేశ్, ఇటు తెలంగాణలో వానలతో ప్రజలు ఇక్కట్లకు గురవుతున్నారు. ఏర్లు, నదులకు భారీగా వరద నీరు చేరడంతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. బుడమేరు వరద ఉధృతితో విజయవాడ జలదిగ్బంధంలో చిక్కుకుంది. భారీ వర్షాలు, వరదలకు విజయవాడ మీదుగా వెళ్లే పలు రైళ్లు రద్దు కాగా, కొన్నింటిని దారి మళ్లించారు. కొండపల్లి, రాయనపాడులో రైలుపట్టాలపై వరదతో, ట్రాక్‌పైనే రైళ్లు నిలిచి పోయాయి. బస్సుల్లో ప్రయాణికులను అధికారులు తరలించారు. భారీ వర్షాలతో ఇబ్బంది పడుతున్న ప్రజలను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. అందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బాధితులను పరామర్శించేందుకు విజయవాడ సింగ్ నగర్‌లో ఆయన పర్యటించారు. బుడమేరు ఉప్పొంగి ప్రవహించడంతో సింగ్ నగర్ జలదిగ్బంధంలో చిక్కుకుంది. విజయవాడలో ఇంత పెద్ద విపత్తును తాను ఎన్నడూ చూడలేదని చంద్రబాబు అన్నారు. వరద పరిస్థితిపై ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.



**తెలంగాణలో వర్ష బీభత్సం:**

**ఉప్పొంగిన మున్నేరు, రైళ్లు రద్దు**

తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. జనజీవనం స్తంభించింది. రోడ్లు కొట్టుకుపోయి ఏపి, తెలంగాణ మధ్య రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పలుచోట్ల రైల్వే ట్రాక్ లకు నష్టం కలగడంతో అధికారులు రైళ్లను దారిమళ్లించారు. భారీ వర్షాలతో రాష్ట్ర వ్యాప్తంగా 9మంది చనిపోయినట్టు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో మున్నేరు వరద ఉధృతి ఎక్కువగా ఉండటంతో వరదలో చిక్కుకున్న వారిని రక్షించేందుకు హెలికాప్టర్లను రంగంలోకి దించుతున్నారు. ఆంధ్రప్రదేశ్ నుండి హెలికాప్టర్‌ను రప్పించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీచేసిన నేపథ్యంలో రాష్ట్రవ్యాప్త పరిస్థితులపై సీఎం రేవంత్ రెడ్డి అత్యవసర సమావేశం నిర్వహించారు. పునరావాస, రక్షణ చర్యలపై సీనియర్ మంత్రులతో ఫోన్‌లో మాట్లాడి సూచనలు చేశారు. రెవెన్యూ, పోలీస్, పంచాయతి రాజ్, వైద్య ఆరోగ్య శాఖ వంటి అత్యవసర శాఖల ఉద్యోగుల సెలవులను రద్దు చేసి రంగంలోకి దించాలని, జిల్లాల్లో ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించి చర్యలు తీసుకోవాలని టెలికాన్ఫరెన్స్ లో కలెక్టర్లను ఆదేశించారు సీఎం. ఎంపీ, ఎమ్మెల్యేలు నియోజకవర్గాల్లోనే ఉండి పరిస్థితులను సమీక్షించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

**జలదిగ్బంధంలో ఖమ్మం, మహబూబాబాద్**

భారీ వర్షాల ప్రభావం ఎక్కువగా ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాలపై పడింది. ఖమ్మం పట్టణంలో మున్నేరు ఉధృతికి పలు కాలనీలు జలమయం అయ్యాయి. ప్రకాశ్ నగర్ వద్ద మున్నేరు ఉధృతంగా ప్రవహిస్తోంది. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం తాళ్లపూసపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో వరద ప్రవాహానికి రైల్వే పట్టాలకింద కంకర కొట్టుకుపోయింది. ట్రాక్ దెబ్బతినడంతో ఆ రూట్ లో రైళ్ల ను నిలిపివేశారు. మహబూబాబాద్ రైల్వే స్టేషన్ లో నిలిపివేసిన మచిలీపట్నం ఎక్స్ ప్రెస్ ప్రయాణీకులకు స్వచ్ఛంద సంస్థలు, పోలీసులు ఆహారపదార్థాలు, నీరు అందించారు. ప్రస్తుతం ట్రాక్ పునరుద్ధరణ పనులు సాగుతున్నాయి. ఏపీ, తెలంగాణలో ఏర్పడ్డ పరిస్థితులపై దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ సికింద్రాబాద్ రైల్ నిలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. కంట్రోల్ రూమ్ ఏర్పాటుతో పాటు, పట్టాల మరమ్మతు, రైల్ సర్వీసుల పునరుద్ధరణపై చర్చించారు. అధికారులు విజయవాడ-కాజీపేట మార్గంలో పలు రైళ్లను పూర్తిగా రద్దుచేయడం లేదా దారి మళ్లించడం చేశారు. ఖమ్మం పట్టణాన్ని ఊహించని వరద చుట్టుముట్టింది. మున్నేరు నది ఉధృతంగా పారుతోంది. ప్రస్తుతం 27.5 అడుగుల ఎత్తులో మున్నేరు ప్రవహిస్తోంది. దీంతో రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. పట్టణంలోని సగం కాలనీలు నీట మునిగాయి. ప్రకాశ్ నగర్ ప్రాంతం జలదిగ్బంధంలో ఉంది. ప్రకాశ్ నగర్ బ్రిడ్జిపై తొమ్మిది మంది ఉదయం నుండి చిక్కుకుపోయారు. వారిని రక్షించేందుకు హెలికాప్టర్ ను రప్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే చీకటి పడటంలో బ్రిడ్జిపైన చిక్కుకున్న వారి భద్రతపై ఆందోళన వ్యక్తం అవుతోంది“మున్నేరుకు ప్రొటెక్షన్ వాల్ నిర్మాణ పనులు నత్తనడక కొనసాగుతున్నాయి. నాలాల కబ్జా, మున్నేరు వరద ఒత్తిడితో నీరు బయటికి పోవడం లేదు.” అని ఆయన అన్నారు.

## అమరవీరులకు నివాళులు.



హనుమకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02 (ప్రజాజ్యోతి): పరకాల నిజాంకు వ్యతిరేకంగా పోరాటం చేసి అసువులు బాసిన అమరవీరులకు అమరధామంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా శివాజీ యువసేన అధ్యక్షులు ఆర్ పి జయంత్ లాల్ మాట్లాడుతూ 1947 సెప్టెంబర్ 2న పరకాలలో జరిగిన త్రివర్ణ పతాక ఆవిష్కరణ , ఊరేగింపు కార్యక్రమంలో పరకాల తాలూకాలోని పలు గ్రామాలకు చెందిన పోరాట యోధులపై నిజాం ప్రభుత్వం జరిపిన మారణకాండలో దాదాపు 20 మంది నిజాం పోలీసుల తుపాకీ తూటాలకు బలి అయి రక్త తర్పణం చేసి అమరులయ్యారని తెలిపారు. వేలాది మంది గాయపడ్డ వారిని స్మరించుకుంటూ పరకాల అమరవీరుల మైదానం , అమరధామంలో నివాళులర్పించడం వారి త్యాగాలు బలిదానాలు వృధా పోకుండా భావితరాలకు చిరస్మరణీయంగా నిలిచిపోయేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శివాజీ యువసేన కమిటీ సభ్యులు వెల్దండి హేమంత్ , ఖాసిం, ఉమామహేశ్వర్ , ఆశ్రిత్, శ్రీహాస్ , అఖిల్ , నిఖిల్ , వంశీ , పవన్ , సమీర్ , ఆదర్శ్ , సాయి చరణ్ , అక్రమ్, బన్నీ తదితరులు పాల్గొన్నారు

## పదిహేను లక్షల సామాన్లు గంగాదేవి ఆహుతి



ఖాళీ బస్తాలు చెట్ల పైన అసలు సామాలు గంగా పాలు

ప్రభుత్వం తమని ఆదుకోవాలి

డోర్నకల్ సెప్టెంబర్ 2 ప్రజా జ్యోతి : గత ఐదు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వానల కారణంగా మహబూబాబాద్ జిల్లాలో అత్యధిక వర్షాపాతం నమోదైంది. అందులో భాగంగా ములకలపల్లి గ్రామంలో పాత ఇనుప సామాను హెూల్ సేల్ వ్యాపారం చేస్తూ జీవనం సాగించే నాగేశ్వరావు రెండు రోజులుగా ప్రకృతి విపత్తులు విలయతాండవం చేసిన వర్ష బీభత్సవానికి 15 లక్షల సామాన్లు గంగాదేవి ఆహుతి అయిందని కన్నీరు మునీరుగా విలపించాడు ఏక్కడ చూసిన సామాను నీళ్లల్లో కొట్టుకుపోయి ఖాళీ బస్తాలు చెట్ల పొదల్లో ఉన్నాయని వాటిని చూసుకుంటూ ఆవేదన వ్యక్తం చేశాడు తక్షణమే ప్రభుత్వం స్పందించి తమను ఆదుకోవాలని ఆయన తెలిపారు.

# ఆగమాగం.. రాత్రంతా బస్సులోనే

**వరంగల్:** తెలంగాణలో భారీ వర్షాలతో జనజీవనం అస్తవ్యస్తమైంది. వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్, ఖమ్మం, సూర్యాపేట జిల్లాల్లో వానలు దంచికొడుతున్నాయి. రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తోన్న వర్షాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వరంగల్ జిల్లా నెక్కొండ మండలం వెంకటాపురం శివారులోని వరద నీటిలో ఆర్టీసీ బస్సు శనివారం రాత్రి చిక్కుకుంది. వేములవాడ నుంచి మహబూబాబాద్‌కు వెళుతుండగా.. వెంకటాపురం వద్ద తోపనపల్లి చెరువు ఒక్కసారిగా పొంగి బస్సు నీటిలోనే చిక్కుకుపోయింది. ఆ సమయంలో బస్సులో 40 మంది ప్రయాణికులు ఉండగా.. ఎటూ వెళ్లలేని పరిస్థితి నెలకొంది. దీంతో రాత్రంతా బస్సులోనే ఉండిపోయారు. తమను కాపాడాలని బంధువులు, అధికారులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న కలెక్టర్ గ్రామానికి చేరుకుని ట్రాక్టర్ సాయంతో బస్సులోని ప్రయాణికులను రక్షించారు. అనంతరం వారిని స్థానికంగా ఉన్న ఓ పాఠశాలకు తరలించారు. వర్షం తగ్గిన తర్వాత ప్రయాణికులను వారి స్వగ్రామాలకు తరలిస్తామని చెప్పారు.

కారులో మృతదేహం

మరోవైపు, సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో భారీ వర్షాలతో వాగులు, వంకలు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. వైష్ణవి పాఠశాల సమీపంలోని వాగులో రెండు కార్లు, ఆటోలు వరద ఉద్ధృతికి కొట్టుకుపోగా.. కారులో ఓ మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. దీనిపై అధికారులకు సమాచారం ఇచ్చారు. వరద ధాటికి డివైడర్ల పైనుంచి నీరు ప్రవహిస్తుండగా.. వాటిని పగలగొట్టి అధికార యంత్రాంగం సహాయక చర్యలు చేపట్టింది. అటు, అనంతగిరి, మేళ్లచెరువు రహదారులపై పూర్తిగా రాకపోకలు నిలిపేశారు. కోదాడ పెద్ద చెరువు మత్తడి దూకడంతో నయనగర్ జలదిగ్బంధంలో చిక్కుకుంది. లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. శనివారం రాత్రి 8:30 గంటల నుంచి ఆదివారం ఉదయం 6 గంటల వరకూ భారీ వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. తెలంగాణ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ ఈ వివరాలను వెల్లడించింది. అత్యధికంగా సూర్యాపేట జిల్లా




హుజూర్‌నగర్‌లో 299.8 మి.మీ, మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తిలో 298 మి.మీ, సూర్యాపేట జిల్లా చిలుకూరులో 297.8 మి.మీల వర్షపాతం నమోదైనట్లు తెలిపింది. అటు, ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. చిన్నగూడురు 42.85, నెల్లికుదురు 41.65, పెద్దనాగారం 40.28, కొమ్మలవంచ 38.93, దంతాలపల్లి 33.25, మాల్యాల 33, మరిపెడ 32.4, లక్కవరం 31.98, కేసముద్రం 29.8, ఆమన్ గల్ 28, మహబూబాబాద్ 27.25 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు చెప్పారు. రెడ్లవాడలో 43.55, కల్లెడ 27.88 సెం.మీల వర్షపాతం నమోదైందని పేర్కొన్నారు. అటు, ఉమ్మడి వరంగల్ జిల్లాలోనూ భారీ వర్షాలతో జన జీవనం స్తంభించింది. నగరంలోని పలు కాలనీలు నీట మునిగాయి. ఓ ప్రైవేట్ పాఠశాల ప్రాంగణంలో వరద నీరు చేరి స్కూల్ బస్సులు నీట మునిగాయి. పాలేరు జలాశయంలోకి 40 వేల క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. వనపర్తి జిల్లాలోని సరళ సాగర్‌కు వరద పోటెత్తగా పలు ప్రాంతాలు ముంపునకు గురయ్యాయి. అటు, ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పాలేరు రిజర్వాయర్ ప్రమాదకరపు అంచుల్లో అలుగు పోస్తుంది. దీంతో పాలేరు గ్రామంలో ఇళ్లు నీట మునగడంతో ప్రజలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. వేల ఎకరాల్లో పంట నీట మునిగింది.